ఈనాడు
సూర్యాపేట

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

డేరా భూముల పరిశీలన




వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు గుర్మీత్ రాంరహీంసింగ్‌పై నేరా రోపణలు రావడంతో వెలిమినేడు శివారులో 'డేరా సచ్చాసౌదా' పేరుతో ఆయనకున్న 56 ఎక రాల భూముల అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఆయనపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో డేరా సచ్చాసౌదా ఆక్రమణలో ఉన్న అసైన్డ్ భూమిని శనివారం చిట్యాల తహసీల్దారు విశాలాక్షి పరిశీలించారు.

- వివరాలు ప్రధాన సంచిక 11లో



నకిరేకల్ మండల కేంద్రంగా సాగుతున్న కల్తీ బొగ్గు దందా గుట్టు రట్టయింది. డంపులోని బొగ్గుతోపాటు ఆరు లారీలు, పొక్లెయి న్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి సూర్యాపేట జిల్లా పాలకవీడు మండం లోని దక్కన్ సిమెంట్ పరిశ్రమకు బొగ్గు తరలే క్రమంలో ఈ అక్రమం చోటుచేసుకుంటోంది. -2లో...

కుట్టే.. కుట్టే.. కోట్లు కొల్లగొట్టె



పెరిగిపోతున్న దోమల నివారణ వ్యయం
ఏటా దాదాపు రూ.12.6 కోట్ల భారం
సామాన్యులకు తడిసిమోపెడవుతున్న ఖర్చు

సూర్యాపేట(తాళ్లగడ్డ), కుడకుడ రోడ్డు, న్యూస్‌టుడే


దోమల నివారణకు ప్రభుత్వం ఏటా రూ. కోట్లు ఖర్చు చేస్తోంది. అయినా నివారణ సాధ్యం కావడం లేదు. ఫలితంగా ప్రజలు వ్యక్తిగతంగా నిత్యం మరి కొంత ఖర్చు చేయక తప్పడం లేదు. బహి రంగ మార్కెట్లో లభిస్తున్న వివిధ రకాల దోమల నివారణ మందులను వినియోగిస్తు న్నారు. లేదంటే దోమలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వీటి సమస్య అధిక మైంది. స్థానిక సంస్థలు సరైన చర్యలు తీసుకోని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారు ణంగా తయారైంది. దోమల నుంచి విముక్తి పొందేందుకు నిరుపేదలు సైతం ఎంతో కొంత ఖర్చు చేయక తప్పని పరిస్థితి నెల కొంది. ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ఏటా రూ. 12.6 కోట్లకుపైగా దోమల నుంచి విముక్తి పొందేందుకు ఖర్చు చేస్తున్నారు. తడిసి మోపెడవుతున్న మస్కిటో కాయిల్స్ భారంపై కథనం..

అధ్వానంగా పారిశుద్ధ్యం


పారిశుద్ధ్య నివారణ చర్యలపై స్థానిక సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కాల్వల్లో పేరుకుపోయిన (మిగతా 7లో)

ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, భువనగిరి, మిర్యాల గూడ, కోదాడ, సూర్యాపేట పురపాలికలతో పాటూ నగర పంచాయతీలైన దేవరకొండ, హుజూర్‌నగర్‌లలో 'ఈనాడు' దాదాపు వెయ్యి మందిపై ఈ పక్కన అంశాలపై సర్వే నిర్వహించగా వారు ఎక్కువగా దోమల వల్ల అనారోగ్యం పాలవుతున్నామని వెల్లడించడం గమనార్హం.


దోమల నివారణకు నెల నెలా ప్రజలు చేస్తున్న ఖర్చు ?



దోమల నివారణకు ఎలాంటి పద్ధతులు వినియోగిస్తున్నారు



దోమకాటుకు గురై వైద్యానికి చేస్తున్న ఖర్చు ?



త్వరలో యాదాద్రికి ముఖ్యమంత్రి



అభివృద్ధి పనులను పరిశీలించేందుకే..

యాదగిరిగుట్ట - న్యూస్‌టుడే

అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ త్వరలో యాదగిరిగుట్టకు రానున్నారు. ఇప్పటికే మహా దివ్యక్షేత్రం ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆలయ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. మాస్టర్‌ప్లాన్ (మిగతా 7లో)



విఘ్నము సేయకు నాయక

మధ్యపత్రంలో



విదేశీ కొంగల వేటగాళ్ల పట్టివేత

.. 7లో

ఈనాడు-ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

ప్రత్యేక శిక్షణ వివరాలు: .... 3వ పేజీలో

వరంగల్‌లో సెప్టెంబర్ 10న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ...

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

59 మంది బైండోవర్

మిర్యాలగూడ గ్రామీణం, న్యూస్‌టుడే: గొలుసు కట్టు మద్యం దుకాణాలను నడుపుతున్నారనే అనుమానంతో 59 మందిని శుక్రవారం బైండోవర్ చేసినట్లు శనివారం గ్రామీణ ఎస్సై కె.శ్రీకాంత్ తెలిపారు. వివరాల ప్రకారం.. మండలపరిధిలోని 22 గ్రామపంచాయతీలలో అక్రమంగా గొలుసు కట్టు మద్యం దుకాణాలను నడుపుతున్నారన్న అనుమానంతో 59 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. గొలుసు కట్టు దుకాణాల వల్ల గ్రామాలో గొడవలు చోటుచేసుకుంటున్నాయని, అందుకే బైండోవర్ చేశామని తెలిపారు.

నకిరేకల్ కేంద్రంగా బొగ్గు కల్తీ

సింగరేణి నుంచి సిమెంట్ పరిశ్రమకు చేరే లోపే దందా

డంపు, ఆరు లారీలు స్వాధీనం



నకిరేకల్ శివారులో అక్రమ బొగ్గు డంపు

నకిరేకల్, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంగా సాగుతున్న బొగ్గు కల్తీ దందా గుట్టురట్టయింది. సిమెంట్ పరిశ్రమకు తరలించే బొగ్గును మార్గమధ్యంలోనే నాసిరకం బొగ్గుతో కల్తీ చేసి అసలు బొగ్గును ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. నకిరేకల్-శాలిగౌరారం రహదారిపై నకిరేకల్ శివారులో అక్రమ బొగ్గు డంపును, ఆరు లారీలను, ఒక పొక్లెయిన్‌ను నకిరేకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డంపు కాపలాదారును అదుపులోకి తీసుకున్నారు. నకిరేకల్ ఎస్సై కె.నర్సింహరావు తెలిపిన వివరాల ప్రకారం ఇలా.. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవానీపురంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ తమ పరిశ్రమకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరులోని సింగరేణి కోల్ కాలరీస్ నుంచి బొగ్గు కొనుగోలు చేస్తోంది. మణుగూరు నుంచి పాలకీడుకు లారీల్లో రవాణాచేసే ఈ బొగ్గును నకిరేకల్‌లో కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు. మణుగూరు నుంచి నాణ్యమైన సింగరేణి బొగ్గును పాలకీడులోని దక్కన్ సంస్థకు తరలించే లారీలు మార్గమధ్యంలో నకిరేకల్ శివారులోని అక్రమ డంపునకు చేరుకుంటున్నాయి. ఇక్కడ నాణ్యమైన బొగ్గులో నాసిరకం బొగ్గు చూరను కల్తీచేసి సిమెంట్ సంస్థకు తరలిస్తున్నట్లు దక్కన్ సిమెంట్స్ సంస్థ నాణ్యతావిభాగం మేనేజర్ కె.వి.సి.నర్సింహరావు దీనిపై ఫిర్యాదు చేయడంతో శుక్రవారం రాత్రి బొగ్గు కల్తీ డంపును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వివరించారు. డంపువద్ద ఉన్న ఆరు లారీలను, పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నామని, లారీల డ్రైవర్లపై కేసులు నమోదు చేసి సీఐ కె.సుబ్బిరామిరెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

బొగ్గు కల్తీ ఇలా..

జాతీయ రహదారిపై ఉన్న నకిరేకల్‌లో బొగ్గును కల్తీ చేసేందుకు అక్రమార్కులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకున్నారు. రవాణాకు మంచి వెసులుబాటు ఉండటంతో నకిరేకల్-శాలిగౌరారం రహదారి వెంట వ్యవసాయ భూముల మధ్యన ఈ డంపును ఏర్పాటు చేశారు. దీనిని స్థానికంగా ఉండే కట్టె బొగ్గు బట్టీగా నమ్మించారు. డంపులో బొగ్గును గ్రేడింగ్ చేసేందుకు రెండు పెద్ద జల్లెడలు అమర్చారు. మణుగూరు నుంచి నాణ్యమైన సింగరేణి స్టీమ్ బొగ్గుతో దక్కన్ సిమెంట్‌కు బయలుదేరే లారీలు నేరుగా పాలకీడుకు కాకుండా నకిరేకల్‌లోని ఈ డంపు వద్దకు చేరుకుంటున్నట్లు గుర్తించారు. ఆయా లారీల్లోని నాణ్యమైన స్టీమ్ బొగ్గును తీసి డంపులో సిద్ధంగా ఉన్న నాసిరకం డోలాబొగ్గు చూరతో కల్తీచేసి పొక్లెయిన్ సాయంతో లారీల్లోకి ఎత్తి దక్కన్ సిమెంట్‌కు తరలిస్తున్నారు. సిమెంట్ కంపెనీ ఫిర్యాదుపై ఆరా తీయడంతో ఈ కల్తీ బాగోతం వెలుగుచూసింది.



పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలు, పొక్లెయిన్

స్పాంజ్ ఐరన్ సంస్థల నుంచి నాసిరకం బొగ్గు..

స్పాంజ్ ఐరన్ సంస్థల్లో వాడి పడేసిన డోలా బొగ్గు చూరను తక్కువ ధరకు సేకరించి నకిరేకల్ వద్ద డంపులో నిల్వ చేస్తున్నారు. 20 టన్నుల నుంచి 21 టన్నులుండే నాణ్యమైన సింగరేణి స్టీమ్‌బొగ్గు లారీలోడుకు రూ. 95వేల వరకు విలువ ఉంటుంది. దీనిలో రూ.10 వేల నుంచి రూ.15వేలకు లోడు చొప్పున దొరికే డోలాబొగ్గు చూరను కల్తీచేస్తున్నారు. లారీల నుంచి తీసిన నాణ్యమైన బొగ్గును ముఠా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తోంది.



చూరతో కల్తీచేసి లారీలోకి ఎత్తిన స్టీమ్‌బొగ్గు

ముగ్గురు వ్యక్తులు కీలకం

నకిరేకల్ వద్ద బొగ్గు కల్తీ దందా నిర్వహిస్తున్న ముఠాలో హైదరాబాద్‌కు చెందిన రఘురాం, గణేష్, యాదయ్యలు కీలకమని ప్రాథమికంగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. ఈ దందాతో స్థానికులకు ఎవరికైనా సంబంధం ఉందా, అంతా బయటివారే దీనికి నిర్వహిస్తున్నారా అనే అంశాలపై దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు.

50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

మఠంపల్లి, న్యూస్‌టుడే: విశ్వసనీయ సమాచారం మేరకు మఠంపల్లి శౌరీనగర్‌లోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వి.నరసింహారెడ్డి చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఎస్సై వి.జానయ్యతో కలిసి జరిపిన దాడుల్లో ఓ ఇంట్లో 50 కిలోల బరువున్న 100 బస్తాలను నిల్వ చేశారన్నారు. వీటికి ప్రభుత్వ సీలు ఉన్నట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో పట్టుబడిన బియ్యం పాత నేరస్థుడు తవనం శ్రీనివాసరెడ్డివిగా గుర్తించామన్నారు. కొందరు డీలర్ల ప్రమేయం కూడా ఉండొచ్చని అనుమానిస్తున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని చెప్పారు.



మఠంపల్లిలో పట్టుబడిన పీడీఎస్ బియ్యం వివరాలను వెల్లడిస్తున్న సీఐ నరసింహారెడ్డి

116 బస్తాల బియ్యం స్వాధీనం

యండ్లపల్లి(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: యండపల్లి గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 116 బస్తాల బియ్యాన్ని శనివారం సూర్యాపేట గ్రామీణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భాషానాయక్‌తండాలో ప్రస్తుతం నివాసం ఉంటున్న గుగులోతు లింగ అలియాస్ నాగు గతంలో ఉప్పుకు బదులు నూకలు ఇచ్చే వ్యాపారం చేసేవారు. లాభాలు రావడం లేదని ఉప్పు వ్యాపారం బంద్ చేసి రేషన్ బియ్యాన్ని కిలో రూ.పది చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అలా కొన్న బియ్యాన్ని నెల రోజుల క్రితం మిర్యాలగూడకు చెందిన రమణ అనే వ్యాపారికి విక్రయించారు. ఆ తర్వాత నుంచి సేకరిస్తున్న 116 బస్తాల బియ్యాన్ని యండ్లపల్లి గ్రామంలోని ఒగ్గు రాములు ఇంట్లో ఒక గదిని కిరాయికి తీసుకుని బియ్యాన్ని నిల్వ చేశారు. సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లింగా అలియాస్ నాగుది నూతనకల్ మండలం సోమ్లాతండా. లింగాపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సూర్యాపేట గ్రామీణ ఎస్సై జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలరావు

నల్గొండ లీగల్, న్యూస్‌టుడే: న్యాయవాదుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డి.తిరుమలరావు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని న్యాయమూర్తి శనివారం నల్గొండలో ప్రారంభించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోందని.. అందులో భాగంగా న్యాయవాదులను నియమించి వారికి చట్టాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రత్యేక అదనపు జిల్లా జడ్జి విందేశ్వరి మాట్లాడుతూ న్యాయవాది నిత్య విద్యార్థి అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ తరఫున శిక్షకులు ఎస్.నంద, జి.నారాయణ న్యాయవాదులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. సంస్థ కార్యదర్శి జడ్జి కె.ప్రభాకరరావు, జిల్లా బార్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్, చక్రవర్తి, ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలోని ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న న్యాయమూర్తి తిరుమలరావు, పక్కన ప్రత్యేక జిల్లా అదనపు జడ్జి విందేశ్వరి తదితరులు

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	82-00	79-00
రిటైల్	97-00	94-00
డ్రెస్డ్	136-00	136-00
స్కిన్‌లెస్	160-00	160-00



ఖజానా ఖాళీ...!

బిల్లుల చెల్లింపునకు అనధికారిక ఫ్రీజింగ్

ట్రెజరీల్లో పనిచేయని సర్వర్

డబ్బులు అందక ఉద్యోగుల తిప్పలు

నల్గొండ (కలెక్టరేట్), న్యూస్‌టుడే

ప్రభుత్వం వద్ద నిధులు లేవు.. ఖజానా ఖాళీ అయ్యాయి.. దీంతో కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపునకు బ్రేక్ పడింది. ఉద్యోగులతో పాటు స్థానిక సంస్థలు, విద్యా సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం నుంచి చెల్లించాల్సిన బిల్లులు వారం రోజుల నుంచి అందకపోవడంతో అన్ని వర్గాలవారు, సంస్థల వారు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంలో మార్చి చివరి వారంలో కొన్నింటిని నిలిపివేసేందుకు ప్రభుత్వం ట్రెజరీల్లో బిల్లుల చెల్లింపుల్లో అధికారికంగా ఫీజింగ్ అమలుచేసేది. కానీ ప్రస్తుతం తెలంగాణ సర్కార్ ఇటీవల కొన్ని నెలల నుంచి అనధికారికంగా నెలలో రెండు లేదా మూడు సార్లు ఫీజింగ్ అమలు చేస్తూ సర్వర్‌ను నిలిపివేస్తుండంతో అనేక మంది అవస్థలు పడుతున్నారు.

పంచాయతీల్లో నిలిచిన పనులు

స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గ్రామాల్లోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు నిధుల విడుదలలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ మేరకు గతంలో ఎన్నడూ లేని విధంగా 14వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులను ప్రభుత్వం నేరుగా ట్రెజరీ కార్యాలయాల్లో జమచేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయింపు జరిగింది. నల్గొండ జిల్లాలోని 502 గ్రామ పంచాయతీలకు రూ.26.90కోట్లు, సూర్యాపేట జిల్లాలోని 323 పంచాయతీలకు 15.45 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 334 పంచాయతీలకు 16.12 కోట్లు చొప్పున విడుదల చేశారు. ఈ నిధులతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, వీధి దీపాలు, విద్యుత్తు బిల్లుల చెల్లింపు, మోటర్ల కొనుగోలు పనులకు ఈ నిధులను వినియోగిస్తున్నారు. పనులు పూర్తి కాగానే బిల్లుల చెల్లింపు జరుగకపోవడంతో కొత్త పనులు చేపట్టడంలో జాప్యం ఏర్పడుతుంది. పనులు పూర్తి అయిన తర్వాత వాటి వివరాలను ట్రెజరీ కార్యాలయాల్లో అందచేసిన తర్వాత బిల్లుల చెల్లింపు జరుగుతుంది. అయితే ప్రభుత్వం అనధికారికంగా ఫీజింగ్ అమలుచేస్తూ సర్వర్‌ను పని చేయకుండా నిలిపివేస్తుండటంతో ట్రెజరీల్లో కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపునకు బ్రేక్ పడుతోంది. దీంతో పంచాయతీల్లో సమస్యలు ఏర్పడుతున్నాయి.

ఆర్థిక ఇబ్బందుల్లో ఉద్యోగులు

ప్రభుత్వ ఉద్యోగులు పొందే వేతనంలో ప్రతినెలా కొంత జీపీఎఫ్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు పొదుపు చేసిన డబ్బును తీసుకుని అవసరాలను తీర్చుకోవడం జరుగుతుంది. అయితే ప్రభుత్వం నెలలో ఒకటి, రెండు సార్లు వారం పది రోజుల పాటు సర్వర్ బిజీ పేరుతో అనధికారికంగా ట్రెజరీ కార్యాలయాల్లో బిల్లుల చెల్లింపునకు బ్రేక్ వేస్తుండటంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తాము పొదుపు చేసుకున్న డబ్బును సకాలంలో అవసరాలకు అందజేయకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 45 వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో జీపీఎఫ్, ఇతర బిల్లులకు సంబంధించి రోజుకు 200-300 వరకు ట్రెజరీలకు మంజూరు పత్రాలు వస్తుంటాయి. వారం రోజులు బిల్లుల చెల్లింపు నిలిచిపోవడంతో వాటి సంఖ్య వేలల్లో చేరుతుంది. వాటన్నింటికి బిల్లులు చెల్లింపులో మళ్లీ జాప్యం ఏర్పడుతుంది. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరాలకు సంబంధించిన బిల్లులు సైతం నిలిచిపోతున్నాయి.

నేడు గుట్టలో 'యాదాద్రి' పౌరాణిక పద్యనాటకం

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి, తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని యాదాద్రి గార్డెన్‌లో ఏపీటీఎం హైదరాబాద్ వారిచే "యాదాద్రి" (శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం) పౌరాణిక, భక్తిరస పద్యనాటకం ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు రచ్చ యాదగిరి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు ఉద్యోగ మేళా

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో సైక్వాడ్ ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మారం నాగేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు హాజరుకావచ్చని చెప్పారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర స్టడీ సర్కిల్ (షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ), నల్గొండలో ఫౌండేషన్ కోర్సు స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీలో 100 మందికి ఉచిత శిక్షణ ఇచ్చేందుకు నల్గొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ తెలిపారు. అర్హులైన డిగ్రీ, పీజీ పూర్తిచేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు వెబ్‌సైట్ tsstudycircle.in లో సెప్టెంబర్ 8 లోపు దరఖాస్తు చేయాలని చెప్పారు. అర్హత పరీక్ష సెపెంబర్ 17న నల్గొండలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 3 నుంచి 2018 మార్చి 31 వరకు కొనసాగుతుందన్నారు.

నల్గొండ విద్యావిభాగం: తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం (బీసీ స్టడీ సర్కిల్), నల్గొండ ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన అర్హులైన బీసీ అభ్యర్థుల నుంచి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీఎస్ బీసీ ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం సంచాలకుడు కె.విజయ్‌కుమార్ తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్ tsbcstudycircles.cgg.gov.in, studycircle.cgg.gov.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



సూర్యాపేటలో మాట్లాడుతున్న వై.శ్రీనివాస్

అంజనాపురి కాలనీ(కుడకుడరోడ్డు), న్యూస్‌టుడే: గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ)లో గత ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేటలోని జె ఫంక్షన్ హాల్‌లో గ్రామీణ వికాస్ బ్యాంకు తాత్కాలిక ఉద్యోగుల సంఘం నిర్వహించిన రాష్ట్ర స్థాయి 3వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలోనూ ఏపీజీవీ బ్యాంకు తాత్కాలిక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలోని ఏపీజీవీబీ బ్యాంకులో పనిచేస్తున్న 450 మంది ఉద్యోగులు తమ భార్య పిల్లలతో వరంగల్ రీజినల్ కార్యాలయం ఎదుట మహాధర్నా, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి నర్సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో కోశాధికారి శేఖర్, రీజినల్ కార్యదర్శులు ఆంజనేయులు, మోజెస్, సత్యనారాయణ, నర్సింహారావు, మాధవరావు, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, సత్యమూర్తి, సైదులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఏపీజీవీబీ ఉద్యోగులు

మక్తాకొత్తగూడెం వీఆర్వో సస్పెన్షన్

ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పిస్తానంటూ రైతుల వద్ద అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయడమే కాకుండా ఫోర్జరీ సంతకాలతో నకిలీ పాసు పుస్తకాలను అంటగట్టిన ఆత్మకూర్(ఎస్) మండలం మక్తాకొత్తగూడెం వీఆర్వో శ్రీనును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులు శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయానికి చేరినట్లు తహసీల్దార్ సీహెచ్.వెంకటేశ్వర్లు వెల్లడించారు. మక్తాకొత్తగూడెం వీఆర్వోగా కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న శ్రీను ఆ గ్రామం చుట్టుపక్కల పల్లెలైన బొప్పారం, మిడ్తనపల్లిలకు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో రైతుల వద్ద, భూమిలేని అమాయకుల వద్ద భూపట్టా చేయిస్తానంటూ రూ.2వేల నుంచి రూ.20వేల వరకు డబ్బులు అక్రమంగా వసూలు చేశారు. మక్తాకొత్తగూడెం శివారు భూములున్న శెట్టిగూడెం గ్రామ పంచాయతీ పరిధి అస్లాతండా రైతులైన వాంకుడోత్ చిన్న కోక్యా, వాంకుడోత్ హాల్యా అనే ఇద్దరు రైతుల నుంచి రూ.10వేల వరకు తీసుకొని ఫోర్జరీ సంతకాలతో కూడిన ఒకే నంబరు గల పట్టాదారు పాసుపుస్తకం, భూమి యాజమాన్య పుస్తకంను ఇద్దరికి అంటగట్టాడు. ఈ విషయం వెలుగులోకి రావడంతో 'ఈనాడు మినీ'లో వీఆర్వో లీలలపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఏకకాలంలో శ్రీను విధులు నిర్వహించిన మక్తాకొత్తగూడెం, మిడ్తనపల్లి, బొప్పారం గ్రామాలలో ఈ నెల 4న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు గ్రామ పంచాయతీ కార్యాలయాలలో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ విచారణంలో బొప్పారంలో పలువురు రైతులు తమ వద్ద డబ్బులు తీసుకున్నాడని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ మేరకు సస్పెన్షన్ విధించినట్లు తహసీల్దారు పేర్కొన్నారు.

హుజూర్‌నగర్

విరివిగా మొక్కలు నాటాలి

లక్కవరం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం లక్కవరంలో రైతులతో కలిసి మొక్కలు నాటారు. పొలం గట్లపై టేకు, ఎర్రచందనం, శ్రీగంధ తదితర మొక్కలను నాటడం వల్ల అదనపు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. సైదులు, లింగస్వామి నర్సిరెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో నాగపద్మజ కోరారు. శనివారం పాలకవీడులో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఉపాధి హామీ అధికారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉపసర్పంచి దేవేందర్, తెరాస మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సైదిరెడ్డి, అనంతప్రకాశ్, నాగరాజు పాల్గొన్నారు.

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



దిర్శించర్లలో విఘ్నేశ్వరుడికి పూజలు



హుజూర్‌నగర్‌లో అన్నదానం కార్యక్రమన్ని ప్రారంభిస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



గరిడేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



గుడుగుంట్లపాలెంలో..

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం, శనివారం గణనాథులకు ఘనంగా పూజలు జరిగాయి. పట్టణంలో 60కి పైగా వినాయకుడి ప్రతిమలు ప్రతిష్ఠించారు. అన్ని చోట్ల వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆరో వార్డులో జరిగిన కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి విఘ్నేశ్వరుడి పూజలో పాలొన్నారు.

మేళ్లచెరువు: మండలంలో గణేశ్‌తినవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథుని ప్రతిమలను మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం ప్రధాన కూడళ్లలో పలుచోట్ల ఏర్పాటు చేశారు. శుక్ర, శనివారాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల సందర్భంగా అన్ని గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

నేరేడుచర్ల: వినాయకచవితి పండుగ సందర్భంగా వాడవాడలా గణనాథుడికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. జాన్‌పహాడ్ రోడ్డులోని ఆర్.కె.కాంప్లెక్స్, సాయిబాలాజీ రెసిడెన్సీ, రాఘవేంద్ర కాలనీ, స్వాగత్ టాకీస్ రోడ్డులోని పాల కేంద్రం వద్ద, గ్రామీణవికాస్ బ్యాంకు సమీపంలో, శివాలయంలో, విజయదుర్గ ఆలయంలో ఇంకా పలుచోట్ల గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దిర్శించర్ల, పెంచికల్‌దిన్న తదితర పలు గ్రామాల్లో విఘ్నేశ్వరుడికి పూజలు జరుపుతున్నారు.

హుజూర్‌నగర్ గ్రామీణం: మండల వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రధాన కూడళ్లల్లో పందిర్లను ఏర్పాటు చేసి వివిధ ఆకారాల్లో ఉన్న విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగగిరి నెహ్రూ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి ఎండీ ఫాతిమా, వార్డు సభ్యురాలు జయమ్మ, నాగరాజు, నాగేంద్రబాబు, నర్సింహరెడ్డి, గోపి, వెంకటేశ్వర్లు, నగేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు. బూరుగడ్డ నాగేంద్ర నగర్‌లో సర్పంచి రాధిక దేశ్‌ముఖ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపాలపురంలో జరిగిన వేడుకల్లో సర్పంచి చీకూరి రాజు, యెలిశెట్టి బ్రహ్మం, శాసనాల హనుమంతరావు, పెద్ద వెంకటేశ్వరరావు, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి పలుచోట్ల ఏర్పాటుచేసిన వినాయకునికి పూజలు చేశారు.

నేరేడుచర్ల: గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేరేడుచర్లలో శుక్రవారం పోలీసులు ప్రధాన వీధుల్లో కవాతు ప్రదర్శన నిర్వహించారు. నేరేడుచర్ల, గరిడేపల్లి ఎస్సైలు నరేష్, రామకృష్ణారెడ్డి, ఏఎస్ఐసాగర్‌రావు, ప్రతేక బృందం పాల్గొన్నారు.

బొత్తులపాలెం(పాలకవీడు గ్రామీణం): మండల వ్యాప్తంగా శుక్రవారం విఘ్నేశ్వరుడి పూజలు ఘనంగా జరిగాయి.



నేరేడుచర్లలో పోలీసుల కవాతు



హుజూర్‌నగర్‌లో శ్రీమన్నారాయణ కాలనీలో విఘ్నేశ్వరుని పూజలు నిర్వహిస్తున్న స్థానికులు



హుజూర్‌నగర్‌లో..



మేళ్లచెరువులో..

రెండు వర్గాల మధ్య ఘర్షణ

రేవూరు (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ ఘటనపై మేళ్లచెరువు ఠాణాలో శనివారం కేసు నమోదైంది. ఏఎస్సై సైదా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాదం విజయ్‌కుమార్, సాదం శ్రీను వర్గీయులకు సిమెంటు రోడ్డు విషయంలో వివాదం ఏర్పడింది. దీంతో గత కొన్నాళ్లుగా వారు వ్యక్తిగత కక్షలు పెంచుకున్నారు. పలుమార్లు ఘర్షణ పడ్డారు. గతంలో కేసులు కూడా నమోదయ్యాయి. కాగా. . శుక్రవారం రాత్రి గంగపాలెంలో మళ్లీ రెండు వర్గాల వారు ఘర్షణ పడ్డారు. విజయ్‌కుమార్‌పై కత్తితో దాడి చేయటంతో శ్రీనుకు గాయమైంది. ఈ క్రమంలో ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు ఠాణాలో ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ మేరకు సాదం శ్రీను తో పాటు మరో ముగ్గురు, విజయ్‌కుమార్‌తో పాటు మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: కనీస వేతనాల అమలు జీవో కాలపరిమితి ముగిసినా పునరుద్ధరించటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాదగిరిరావు అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సిమెంటు క్లస్టర్ సమావేశంలో మాట్లాడారు. తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవటం లేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 19న చేపట్టే రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. శీతల రోషపతి, నరసింహ, వీరయ్య, నర్సిరెడ్డి, రమేష్, రాంబాబు, శ్రీను, అంకారావు, దావుద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నీట మునిగిన వరి చేలు



ఘంటవారిగూడెంలో వరి చేనులో వర్షపు నీరు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెంచికల్‌దిన్న పంచాయతీ పరిధిలోని ఘంటవారిగూడెంలో వాగు పక్కన లోతట్టు ప్రాంతంలోని వరి పొలాలు నీటమునిగాయి. భారీవర్షం కురవడంతో మండలంలోని కొన్ని చెరువులు అలుగులు పోస్తున్నాయి. వాగుల్లో నీటి ప్రవాహాలు పెరిగాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్‌లో సాగుచేసిన వరి, ఆరుతడి పంటలకు మేలు చేసింది. ప్రస్తుతం వరినాట్లు వేస్తున్న రైతులకు ఈ వర్షం వల్ల ప్రయోజనం చేకూరింది.



సర్వారం-సీతారాంపురం మధ్య తెగిన రోడ్డు

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** లై, **సాయిబాబా:** అర్జున్‌రెడ్డి, నేరేడుచర్ల: **వెంకట్రామ:** లై

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం): గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాల్వ సురేష్‌కు చెందిన ఇల్లు శుక్రవారం తెల్లవారుజామున కూలిపోయింది. ఇంటి గోడ బయట వైపునకు కూలిపడటం వల్ల ఇంట్లో నిద్రిస్తున్న సురేష్, అతని భార్య, ఇద్దరు పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

తెగిన డైవర్షన్ రోడు

సర్వారం(గరిడేపల్లి), న్యూస్‌టుడే: తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి సర్వారం నుంచి సీతారాంపురం వెళ్లే దారిలో డైవర్షన్ రోడ్డు తెగిపోయింది. దీంతో గానుగబండ, సీతారాంపురం, కొండాయిగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం కురిసిన భారీ వర్షానికి అదే రోజు రాత్రి వచ్చిన వరదకు రోడ్డు తెగిపోయింది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాలకు వెళ్లాలంటే గరిడేపల్లి మీదుగా పది కి.మీ అదనంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే గుత్తేదారుతో రోడ్డు వేయించాలని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

హుజూర్‌నగర్

విచారణ జరిపించాలి


నాగిరెడ్డిగూడెం(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: కస్తుర్బాగాంధీ విద్యాలయంలో బోధనేతర సిబ్బంది నియామకంలో అక్రమాలు చోటుచేసుకొన్నాయని, అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపిస్తూ శనివారం పలువురు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాశ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన ముఖాముఖిలను జరపకుండా అధికారులు బోధనేతర సిబ్బందిని నియమించారని ఆరోపించారు. నియామకాలలో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఇరుకు నాగరాజు, మీసాల దేవేందర్, కురువేటి రాములు, కరుణాకర్, బాలయ్య పాల్గొన్నారు.

మీరూ స్పందించండి..

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి.

వాట్సాప్ సెల్ నెంబర్లు:
హుజూర్‌నగర్: 96030 18889;
నేరేడుచర్ల: 80085 74435
మేళ్లచెరువు: 97018 21971
మఠంపల్లి: 80085 74420; గరిడేపల్లి: 80085 74395
హుజూర్‌నగర్ గ్రామీణం: 80085 66100

చినుకు పడితే చిత్తడే


హుజూర్‌గనర్‌లోని టీచర్స్ కాలనీలో వీధి దుస్థితి..

పట్టణంలోని టీచర్స్ కాలనీలో చిన్న చినుకు పడినా కనీసం నడవలేని విధంగా బురదమయమవుతోంది. ఒక్కసారి వర్షం పడినా కనీసం వారం రోజుల పాటు బురద ఉంటుంది. అధికారులు పట్టించుకోవాలి. సీసీ రోడ్డు వేయాలి.

- పంపిన వారు: కె.శ్రీనివాస్, టీచర్స్ కాలనీ

సమాధానం: నిధుల లభ్యతను బట్టి వీధుల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం. దశల వారీగా రోడ్లు బాగు చేస్తాం. ఈలోగా ప్రత్యామ్నాయంగా గుంతలు పూడ్చటం లాంటి కార్యక్రమాలను చేస్తాం.

- గోపయ్య, కమిషనర్, నగర పంచాయతీ

సేకరణ: న్యూస్‌టుడే, హుజూర్‌నగర్

చెరువు నీరు వృథా అవుతున్నా పట్టించుకోరా..?


దిర్శించర్లలో ఆక్రమిత పొలాలు మునగకుండా గండి పెట్టిన దృశ్యం

దిర్శించర్ల ఊరచెరువు శిఖాన్ని కొందరు ఆక్రమించుకొని పొలాలు సాగుచేస్తున్నారు. ఆ పొలాలు మునగకుండా ఉండేందుకు చెరువు అలుగుకు గండి పెట్టి నీరు వృథా చేస్తున్నప్పటికీ ఐబీ, రెవెన్యూ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా గండిని పూడ్చాలి.

పంపిన వారు: విజయ్‌కుమార్, దిర్శించర్ల

సమాధానం: ఈ విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి వెంటనే గండి పూడ్పించేందుకు చర్యలు తీసుకుంటాం. గండి పెట్టిన వారిపై కేసు నమోదు చేస్తాం.

- నాగరాజు, జేఈ, ఐబీ

సేకరణ: దిర్శించర్ల(నేరేడుచర్ల), న్యూస్‌టుడే

రోడ్డుకు రెండు పక్కలా పిచ్చి మొక్కలే


నేరేడుచర్లలో రామాపురం రోడ్డులోని ఓ వీధిలో ఇలా..

నేరేడుచర్ల మండల కేంద్రంలో రామాపురం వెళ్లే దారిలో హనుమాన్ పార్‌బాయిల్డు రైస్ మిల్లు ఎదుట ఉన్న బజారులో రోడ్డుకు రెండు పక్కలా పిచ్చిమొక్కలు పెరిగాయి. చినుకు పడితే చిత్తడవుతున్న రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. సీసీరోడ్డు నిర్మించాలి.

పంపిన వారు: ఎస్.సైదాచారి, నేరేడుచర్ల

సమాధానం: వీధిలో పిచ్చిమొక్కలను వెంటనే తొలగింపజేస్తాం. నిధుల లభ్యతను బట్టి సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదిస్తాం.

- అశోక్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి

సేకరణ: నేరేడుచర్ల న్యూస్‌టుడే

మహిళ మృతి

వేపలసింగారం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామంలో ఈ నెల 4న పిచ్చికుక్క దాడిలో గాయపడిన చిన్నపంగు లక్ష్మి(55) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పిచ్చికుక్క దాడిలో గాయపడటంతో ఆమెను హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా వ్యాక్సిన్ లేదని అక్కడి నుంచి సూర్యాపేటకు పంపించారు. అక్కడ చికిత్స పొంది వచ్చిన తరువాత రెండు రోజుల క్రితం ఆరోగ్యం సరిగా లేకపోవడంతో హుజూర్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నామని తెలిపారు. శనివారం సూర్యాపేటకు చికిత్స కోసం వెళ్తుండగా మృతి చెందారని చెప్పారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

గరిడేపల్లి, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు ఐక్య ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ప్రకటించింది. శనివారం ప్రచార గోడపత్రికలు, కరపత్రాలను గరిడేపల్లిలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఎన్ని రకాలుగా ఉద్యమం చేపట్టినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాంబాబు, రవీందర్, రాఘవరెడ్డి, మహిందర్, రాంరెడ్డి, సువర్ణ, అన్నపూర్ణ పాల్గొన్నారు.


గరిడేపల్లిలో గోడపత్రికలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మఠంపల్లి, న్యూస్‌టుడే: మఠంపల్లిలో మూడు దశాబ్దాల నాటి సీఎస్ఐ సెయింట్ పాల్స్ చర్చి శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన ఆలయాన్ని నిర్మించేందుకు డోర్నకల్ డయాసిస్ కార్యదర్శి బీడీపీ రవీంద్ర శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించిన ఆయన కథోలిక సంఘం విస్తరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా చర్చి నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. అధ్యక్ష మండలం పీఠాధిపతి వి.ప్రసాదరావు, కె.పద్మారావు, కేవన్ భూషణం, ఐ.జేర్మియా, ఎం.గోప్యాజేమ్స్, సర్పంచి ఎ.స్రవంతి, కిషోర్‌రెడ్డి, సాగర్, గ్రేగోల్డ్ సిమెంట్స్ ప్రతినిధులు ఎం.శ్రీనివాసరెడ్డి, కిషోర్‌రెడ్డి, లూర్దుమర్రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో సమస్యలను పరిష్కరించాలి


మఠంపల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

మఠంపల్లి, న్యూస్‌టుడే: కేజీబీవీల్లో ఉపాధ్యాయినులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చంద్రశేఖర్, ఆర్.దామోదర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం మఠంపల్లి కేజీబీవీలో ఆవిష్కరించి మాట్లాడారు. రామకృష్ణ, కమల, శ్రీనివాసరెడ్డి, సత్యవతి, విజయలక్ష్మి, ఇందిర జ్యోతి, విజయ, తహీరాబేగం పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. చిరంజీవి, రాజేంద్రప్రసాద్, వీరస్వామి, ప్రదీప, హరిణి, అన్నపూర్ణ, గోవింద్, కిరణ్ పాల్గొన్నారు.

టీకాలను తప్పనిసరిగా వేయించాలి


రేవూరులో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి ప్రేమ్‌సింగ్

రేవూరు (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి ప్రేమ్‌సింగ్ అన్నారు. శనివారం రేవూరు, రాఘవాపురం, మేళ్లచెరువులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాల ద్వారా న్యూమోనియా, డయేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా పిల్లలను కాపాడుకోవచ్చని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మంచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. వైద్య సిబ్బంది రాములు, లక్ష్మి, సుజాత, విజయకుమారి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కర్ణాటక నుంచి నీటిని విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు సోమవారం సాగర్‌లో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి షేక్.యాకూబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గడ్డిపల్లి: ఆదర్శ పాఠశాలలో తొమ్మిదోతరగతి నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సైదులు తెలిపారు. గంటల ప్రాతిపదికన బోధించడానికి ఆసక్తి గల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఎంఎ తెలుగు, ఆంగ్లంతో పాటు బీఈడీ చేసి ఉండాలని.. టెట్ ఉన్నవారికి ప్రాధాన్యముంటుందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గరిడేపల్లి: కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగన్న కోరారు. శనివారం గడ్డిపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మాజీ సర్పంచి గంటా సుధాకర్‌రెడ్డి, కొనుగంటి వెంకటరెడ్డి, వీరమళ్ల వెంకన్న, కారింగుల సంపత్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: **మేళ్లచెరువు:** మేళ్లచెరువులో నూతనంగా నిర్మించిన జల్సియే ఇఫ్‌తద మజీద్ ఎ ఉస్మాన్‌ను ఆదివారం ప్రారంభించనున్నట్టు మహ్మద్ అహ్మద్ నద్వీ, సైసా శనివారం తెలిపారు.

మేళ్లచెరువు: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సూర్యాపేటలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని సమితి మండలాధ్యక్షుడు సీహెచ్ నాగేశ్వరరావు శనివారం విజ్ఞప్తి చేశారు.

దొండపాడు: జడ్పీహెచ్ఎస్‌లో ఆశా జ్యోతులు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: జిల్లా మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడిగా హుజూర్‌నగర్‌కు చెందిన శీలం శ్రీను శనివారం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మత్స్యకార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని చెరువులలో చేపపిల్లలు పోసేందుకు, సొసైటీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.


శీలం శ్రీను

రఘునాథపాలెం(మఠంపల్లి), న్యూస్‌టుడే: రఘునాథపాలెంలో ఆదివారం జరగనున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇరుగు పిచ్చయ్యమాదిగ తల్లి దివంగత కిష్టమ్మ దశదిన కర్మల్లో పాల్గొనేందుకు ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రానున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక దేవబిక్షం శనివారం తెలిపారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం నాగార్జునసాగర్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కె.నగేష్, కుంకు తిరుపతయ్య, అనగంటి మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష ఫీజులు నిర్ణీత మొత్తం కంటే అధికంగా చేస్తున్న వసూళ్లను నిలిపేయాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎంఈవో దశరథనాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. సమాఖ్య నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంజమూరి శ్రవణ్, శ్రీకాంత్, మురళీ, నవీన్, రాజశేఖర్, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: నేరేడుచర్ల పంచాయతీ పరిధిలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పార్టీ గ్రామ కార్యదర్శి కొదుమగుండ్ల నగేష్, ఎడ్ల సైదులు, ఎస్.కె.హఫీజ్, వాస సంపత్, సులువ యాదగిరి, అనగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి పాల్గొన్నారు.

జాన్‌పహాడ్(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: రాజ్యాధికారమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఏవీ రావు కోరారు. శనివారం మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా నియమితులైన తులాల రాముకు నియామక పత్రాన్ని అందజేశారు. షేక్ నబులు, పేరూరి నర్సింహ, గిరి, సైదులు, రామకృష్ణ, సందీప్, జానిబాబా తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌నగర్ గ్రంథాలయంలో పోటీపరీక్షల పుస్తకాలును శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజి ప్రభాకర్ అందజేశారు. గ్రంథాలయ అధికారి మండవ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని అయిదో వార్డు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జడ వెంకన్నను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్ శనివారం నియామకపత్రం అందజేశారు. ధూళిపాళ శ్రీనివాస్, కలకుంట్ల రామయ్య, జాల గురవయ్య, పండ్ల హుస్సేన్, గొల్లగోపు వెంకటేశ్వర్లు, కొరవి వీరయ్య పాల్గొన్నారు.

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: మేళ్లచెరువులోని ఐడియల్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం మదర్ థెరిసా జయంతిని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్వీ రమణకుమార్, ప్రిన్సిపాల్ సైదులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2015 మోడల్ మహీంద్ర మ్యాక్స్‌మో ప్లస్. పూర్తి కండీషన్‌లో గల వాహనము కోదాడలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 77022 05666.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

FOR SALE

డైలీవేర్, చిఫాన్, పెన్సిల్ క్రేప్, పాటూరు కాటన్, ఇక్కత్, కోటా, సికో, జియో శారీస్ అందుబాటు ధరలలో అమ్మబడును. Hyd Road, NLG. ✆ 91603 82884.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

ప్రముఖ జియాలజిస్ట్ వారి ఆధ్వర్యంలో బోరుబావులు చూడబడును. సంప్ర॥ 81869 07124, 94926 36063.

HEALTH CARE

LAPROSCOPIC

TNR లాపరోస్కోపిక్ హాస్పిటల్. డా॥ T.నాగేశ్వరరావు (జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్). అన్నిరకముల అపరేషన్లు చేయబడును. కడుపునొప్పి అపెండిసైటిస్, పైల్స్, హైడ్రోసిల్, హెర్నియా, లివర్ & కిడ్నీ వ్యాధులు. భాస్కర టాకీస్ సెంటర్, నల్గొండ. ✆ 99595 01027.

INDUSTRY

MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757

PERSONAL CLASSIFIEDS

LOST

గొండ్రాల రాంమూర్తి S/o నర్సయ్య, గ్రా॥ పెదనెమిల, మం॥ నూతనకల్. సర్వేనెం. 23/3లోని పట్టా నెం. 86206 గల పాస్‌బుక్ పోయినది. దొరికినవారు సంప్రదించండి. ✆ 98482 80310.

PAYING GUEST ACCOMODATION

Relax Girls Hostel. A/c, Non A/c ప్రారంభమైనది. విశాలమైన రూమ్స్ & Nutritious ఫుడ్, Full సెక్యూరిటీ, లిఫ్ట్ సౌకర్యం. సంప్ర॥ బ్లూబర్డ్స్ స్కూల్, విద్యానగర్, సూర్యాపేట. ✆ 70134 89931.

REAL ESTATE

HOUSE FOR SALE

నల్లగొండలోని మునుగోడు రోడ్ హౌజింగ్‌బోర్డు కాలనీ యందు మెయిన్‌రోడ్‌కు సెకండ్ బిట్‌లో డూప్లెక్స్ హౌజ్ మరియు రెండంతస్తుల భవనం రెండు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 79810 26027.

మిర్యాలగూడ టౌన్ NSP క్యాంప్ ఆంజనేయస్వామి గుడి దగ్గర 216 చ.గ స్థలంలో 4 గదుల శ్లాబు వరండాతో ఇల్లు అమ్మకానికి కలదు. సెల్ నెం. 9550849908, 9989897569

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటిలో 2BHKఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నీష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్‌లోన్. Ph: 9059959696

సూర్యాపేట నిర్మల Hospital రోడ్, చౌదరి కంటి హాస్పిటల్ ఎదురు సందులో JRR కిడ్స్ స్కూల్ ప్రక్కన 360 చ॥గ॥ తూర్పుఫేస్ 9 రూముల ఇల్లు అన్ని వసతులు గలది అమ్మబడును. ✆ 97044 67017.

ఇల్లు అమ్మకం. నల్లగొండ పట్టణంలోని ఓల్డ్ V.T.కాలనీ యందు 300 చ.గ. స్థలం (5775 Sft)లో నిర్మించిన 3 అంతస్తుల భవనం అమ్మకంనకు కలదు. సంప్ర॥ 91779 75480.

LAND FOR SALE

హుజూరునగర్ మెయిన్ రోడ్డున గల విజయలక్ష్మి టాకీస్ 2400 గజాలు అమ్మకానికి కలదు. సంప్రదించండి. 8008499283, 9849068068

యాదాద్రి జిల్లా నుండి 16kmల దూరంలో మోటకొండూర్ మం॥లో 4 ఎకరాల 7 గుంటల పట్టా భూమి - వ్యవసాయ/ వ్యాపారమునకు అనువైనది. అమ్మబడును. ✆ 9704452516

నార్కట్‌పల్లి హైవేకు దగ్గర, నక్కలపల్లి గ్రా॥లో 8.5 ఎ॥ వ్యవసాయ భూమి నీటి సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 96525 45406, 98854, 25219.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మందాపురం గ్రామంలో 5 ఎకరాల అగ్రికల్చర్ భూమి అమ్మకమునకు కలదు, సంప్రదించండి మన్నె నర్సింహ్మారెడ్డి Ph: 9393044448

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

సూర్యాపేట తాళ్ళగడ్డలో 180 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అన్ని వసతులు గలది అమ్మబడును. నో బ్రోకర్స్, డైరెక్ట్ సంప్రదించండి: ✆ 86398 57955.

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

సూర్యాపేటలోని మున్సిపల్ కాంప్లెక్స్ డౌన్‌లో M.S.Reddy School దగ్గర 2 ఇండ్ల మధ్య ప్లాటు 200 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 98486 98725, 97059 03010.

ISO సర్టిఫైడ్ కంపెనీచే పెంచబడుతున్న శ్రీగంధం, మలబారు, వేప చెట్లతో కూడిన ఇండ్ల స్థలాలు ఖమ్మం రోడ్ నందు SRPTకి 10 Km దూరంలో కలవు. 100 చ॥గ॥ ప్లాటు 2 లక్షల 70 వేలు. సంప్ర॥ 96186 61003.

వరంగల్ హైవే పక్కన DTCP అప్రూవుడ్ కలిగిన ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. వంగపల్లి మరియు యాదగిరి టెంపుల్, వివేరా హోటల్‌కి దగ్గర కలదు. Phase-I, P.No. 739- 200Yds, S/F Phase-II, P.No.48- 165Yds, S/F, P.No. 35-147 Yds S/F, P.No. 36- 147Yds S/F P.No. 37 - 147Yds, S/F. ✆ 9849223046

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

Hyd రోడ్డు రైల్వేగేటు దగ్గర పద్మనగర్ ఫంక్షన్‌హాల్ ప్రక్కన ఉత్తరం ఫేస్ 120 చ.గ.ల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 90594 23352.

సూర్యాపేట ఈనాడు ఆఫీస్‌కు ప్రక్కన Highway ప్రక్కన 137 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. వివరములకు సంప్ర॥ 98483 67063.

శివసాయి టౌన్‌షిప్, Opp: బెటాలియన్, 3 రోడ్లు గల 800 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. ప్లాటు నెం. 139, 140, 165, 166. ✆ 94412 41971.

JOBS

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Nirmaan Is Hiring For Project Managers/ Coordinators (Nlg, Guntur, Hyd) 2-5 Yrs Exp.✆:9912456348, thehr.vhl@gmail.com

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 9704545445.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Wanted Lady Teachers to teach UKG to 4th English, Maths & vth to IX Hindi. Cont: Babymoon School, Suryapet. ✆ 98484 33433.

S.H.O వైద్య సేవాసంస్థకు MLT/DMLT/B.Sc-MLTల్యాబ్ టెక్నీషియన్స్, D/B/M ఫార్మశీ, M.Sc.బయో/మైక్రో/న్యూట్రీషియన్ చేసినవారు, కారుడ్రైవర్స్, తెలుగు D.T.P. ఆపరేటర్స్ కావలెను. జీతం. 8-15వేలు, ఉచిత నివాస వసతి. సంప్ర. S.H.O, 2/1, బ్రాడీపేట, గుంటూరు-2. ✆ 98483 91212

నల్గొండ శ్రీవిఘ్నేశ్వర హోండా షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & స్పేర్ పార్ట్స్ నందు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన (F) కావలెను. ✆ 92901 43623, 92900 53788.

సప్తగిరి స్కూల్ UPS/ EM, పానగల్లు నందు 1 to VII English, ప్రీ ప్రైమరి All Subjects బోధించుటకు Teachers కావలెను. PH: 97041 81655.

ఇఫ్‌కో-టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు మిర్యాలగూడ, సూర్యాపేట ఏరియాలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98481 82135, 80741 44324.

సూర్య డయాగ్నొస్టిక్ సెంటర్, కోదాడలో పనిచేయుటకు మెడికల్ పరిజ్ఞానం కలిగి అల్ట్రాసౌండ్ స్కాన్ రిపోర్టింగ్ కొరకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 99089 94523.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9703241280/ 9393877596.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రి ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్లు కావలెను. Ph: 040-66629542, 9948094902

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

Wanted Teachers. Well qualified, Experienced teachers for Primary to teach all subjects. Contact immediately at Choutuppal. Cell: 77803 96211, 86398 48479.

భారత్ పెట్రోల్ బంక్, MLG రోడ్డు నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. సెల్: 98488 38068, 70327 80198.

Wanted Experienced/ Freshers Marketing Executives & Officers For SML Isuzu Authorished Dealer @ Hyderabad, Khammam & Nalgonda ✆ 9553513799

Business Development Managers for MNC Bank. Qly: Any Degree, Age: <28 years, Exp: 1 Y. in marketing. Cont: 82478 13931.

Wanted Maths and Hindi teachers in Primary (E/M) section (I to V) in Nalgonda town immediately. Ph: 73963 64037, 98483 99027.

నల్గొండ టౌన్ నందు కూల్‌డ్రింక్స్ సప్లై చేయుటకు బ్యాడ్జ్ నెం. డ్రైవర్స్, హెల్పర్స్ (25 సం॥లోపు) & కంప్యూటర్ ఆపరేటర్ (Male) కావలెను. సంప్ర॥ 98854 65646.

Wanted Teachers for IIT Phy, Maths & Computer teacher NLG. Cont: 94923 83259, 83285 24789.

Wanted Physics (8th- 10th) & Nursery teacher to teach in K.S.Reddy Model School, Vidyanagar, Suryapet. Cont: 92470 53266.

ఐడియా షోరూమ్, నల్లగొండలో పనిచేయుటకు Lady Telecallers కావలెను. Cell: 98481 05908.

Sansai Group, నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట నందు పనిచేయుటకు టాలీ అకౌంటెంట్స్ 3 సం॥ Exp. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ 2 సం॥ల Exp., సేల్స్ అడ్వైజర్స్ 1 సం॥ అనుభవం గలవారు కావలెను. సంప్ర॥ 91608 99951.

ఇండస్ ఇండ్ బ్యాంక్ (టూవీలర్) ఫైనాన్స్, మిర్యాలగూడ బ్రాంచ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ & కలెక్షన్ ఏజెంట్లు కావలెను. అర్హత: ఇంటర్. సోమవారం (ది. 28). మిర్యాలగూడ బ్రాంచ్ నందు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు. ✆ 08689- 230256.

తెలుగు లేడీ టెలికాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ Job చేయుటకు కావలెను. జీతం: 8000/- నుండి 15,000/- వరకు. Ph: 9154326319.

ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారికి సువర్ణావకాశం. ప్రముఖ టెలికాం కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్ కలవు. సోమవారం, మంగళవారం ఇంటర్వ్యూకు హాజరు కావలెను. సంప్ర॥ 98660 11836.

WANTED JOB

శ్రీసాయి హార్వెస్టర్ షోరూం, మిర్యాలగూడ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం. మీ బయోడేటాతో సంప్ర॥ 99499 60899, 90106 83160.

సాయిశక్తి నర్సరి వారికి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి రైతులతో మంచి పరిచయాలు కలిగి ఉండిన రైతులకు అన్ని రకముల మొక్కలు మార్కెటింగ్ చేయుటకు కావలెను. ✆ 72889 33925.

Charms/ Tdition డిస్ట్రిబ్యూటర్, మిర్యాలగూడ నందు సేల్స్ సూపర్‌వైజర్ కావలెను. టూవీలర్ వారికి ప్రాధాన్యత. ✆ 70360 77999, 93939 82636.

లేడి కంప్యూటర్ ఆపరేటర్స్/ అకౌంట్ అసిస్టెంట్స్ (2) కావలెను. Tallyలో 1 సం॥ అనుభవం గలవారికి ప్రాధాన్యత. శ్రీ వెంకటలక్ష్మి మోటార్స్, సూర్యాపేట. ✆ 80087 28944, 93940 47080.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

Wanted Marketing Executives for a Reputed Photo Album Printing Digital Press Two Wheeler Must. Bhuwanagiri Nalgonda Candidates Prefer ✆ 8977077736/ 9100235553

FACULTY / TEACHERS

Wanted Teachers To Teach Maths, English & Science Upto 4th Class Adavidevulapally, Damaracharla. ✆ 8008000361.

In Huzurnagar Teaching Experienced teachers required to handle high school Maths & Science subjects. ✆ 90005 60077, 90001 70077/ 99635 63057.

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రీ స్వామి కల్యాణం

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి శనివారం తన భక్తజనులతో పూజలందుకుని ఆశీస్సులను అందజేశారు. మూలవర్యులుగా ఆస్థానపూజలు, ప్రతిష్ఠా మూర్తులుగా ఆర్జిత ఆరాధనలతో క్షేత్రం ఆధ్యాత్మిక పర్వాలను నింపుకొంది. బాలాలయంలో పాంచరాత్ర ఆగమశాస్త్రీయంగా శ్రీ స్వామి లక్ష్మీసమేతుడయ్యే కల్యాణపర్వం జరిగింది. సాయంత్రం అలంకార సేవోత్సవాలను నిర్వహించిన పూజారులు విశిష్టతను వివరించారు.



బాలాలయంలో నిత్యకల్యాణంలో పాల్గొన్న భక్తులు

- శివారాధనకు ఏర్పాటైన చరమూర్తుల ఆలయంలో వినాయక చవితి వేడుకలు జరిగాయి. శైవ ఆచారంగా వినాయకుడిని పూజించారు.
- క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తులు హరిహరులను దర్శించి పూజించారు. శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు.
- అనుబంధంగా గల పాతగుట్ట ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యారాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. అలంకార సేవలను నిర్వహించారు.

నేడు శతఘటాభిషేకం

యాదాద్రీశుడి క్షేత్రంలో ఆదివారం స్వాతి వేడుకలు నిర్వహిస్తారు. శ్రీ జన్మనక్షత్రం స్వాతి కావడంతో ప్రత్యేక అభిషేకంతో ఆరాధిస్తారు. ఉదయం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు అష్టోత్తర శతఘటాభిషేకం జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి తెలిపారు.

ఆలయ ముఖమండప నిర్మాణం పనులు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయ విస్తరణలో ముఖమండప నిర్మాణం పనులకు వినాయకచవితిరోజు శ్రీకారం చుట్టారు. ఆలయ పూజారుల సమక్షంలో మండప నిర్మాణానికి చదును చేశారు. గతంలో గరుడ ఆళ్వారుడి గుండు ఉన్నచోటే మండప పిల్లర్ ఏర్పాటుకానుంది. దీంతో ఆళ్వారుడి పేరిటగల సదరు రాతిగుండును తొలగించారు. శ్రీకారం చుట్టిన పర్వంలో ఆలయ ధర్మకర్త నరసింహమూర్తి, పేష్కార్ భాస్కర్‌శర్మ, స్థానాచార్యులతోపాటు పూజారులు పాల్గొన్నారు.

నిత్యరాబడి... యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఖజానాలో శనివారం వివిధ విభాగాల ద్వారా రూ. 11,49,437 నిత్యరాబడి పద్దు కింద జమయ్యాయని దేవస్థానం ఈవో ఎన్.గీత తెలిపారు. ఈ రాబడిలో ప్రధాన పూజలతో రూ. 59,042, ప్రత్యేక దర్శనాలతో రూ. 47,500, వ్రతాలతో రూ. 64,500, కల్యాణకట్టతో రూ. 20,000, అద్దె గదులతో రూ. 59,000, శాశ్వత పూజలు రూ. 6,000, అన్నప్రసాదం రూ. 10,500, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 3,09,920 మిగతావి వివిధ విభాగాల చేకూరాయని ఈవో వివరించారు.



యాదాద్రీశుడి ప్రధాన ఆలయం ఎదుట మండప నిర్మాణానికి చేపట్టిన పనులు

త్వరలో యాదాద్రికి ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి) ద్వారా రూపొందనున్న ఆలయ నగరి, క్యూకాంప్లెక్స్‌ల పరిశీలనకు ఆయన ఇక్కడికి రానున్నారు. తేదీ ఖరారు కాకపోయినా త్వరలోనే ఆయన వస్తారని యాడా అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వచ్చి ఒక దఫా పనుల్ని పరిశీలించాల్సి ఉందని, వరుస కార్యక్రమాలతో ముఖ్యమంత్రి రాక వాయిదా పడుతోందని వారు చెప్పారు. రానున్న రెండు వారాల్లో యాదాద్రి పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి రావొచ్చని అధికార పార్టీ వర్గీయులకు కూడా సమాచారం ఉంది. క్యూ కాంప్లెక్స్ స్థల పరిశీలన చేశాక ముఖ్యమంత్రి చేసే సూచనలతో నిర్మాణాలను వేగవంతం చేయనున్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి..

యాదాద్రిలో ఉద్యాన వనాల పెంపకం, క్యూ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి రూపొందించిన నమూనాలను యాడా(యాదాద్రి అభివృద్ధి ప్రాధికార సంస్థ) నిర్వాహకులు ముఖ్యమంత్రికి చూపించనున్నారు. అపూర్వ శిల్ప సంపదతో 2.33 ఎకరాల విస్తీర్ణంలో రూపొందనున్న స్తంభోద్భవుడిని దర్శించేందుకు భక్తుల రాక గణనీయంగా పెరగనుంది. లక్ష మంది భక్తులు వచ్చినా దర్శనం సులభంగా అయ్యేలా క్యూ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి చిత్రీకరించిన దృశ్య ప్రదర్శనను సాంకేతిక కమిటీ గత గురువారం హైదరాబాద్‌లో తిలకించింది. ఆలయనగరిని హరితమయం చేసే పనులు హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో జరగనున్నాయి.

నమూనాలు చూశాకే..

ధర్మ దర్శనం, రెండు ప్రత్యేక దర్శనాల కోసం ప్రత్యేక సముదాయాలు నిర్మించాలని యాడా ప్రతిపాదించింది. కొండకింద గండిచర్ల వద్ద శ్రీ స్వామి నిలయం పేరిట నిర్మితమయ్యే క్యూ కాంప్లెక్స్‌పై చిత్రీకరించిన నమూనా వీడియోను ముఖ్యమంత్రికి చూపి ఆమోదం పొందాలని యాడా యోచిస్తోంది. వాటిని చూసిన తరువాతే కేసీఆర్ యాదాద్రికి వచ్చి నిర్మితంకానున్న ప్రాంగణాన్ని సందర్శిస్తారని అధికారులు భావిస్తున్నారు. పునర్నిర్మాణ పనుల్లో ఎందుకాలస్యం జరుగుతోందన్న సమాచారాన్ని ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ముఖ్యమంత్రి ఇప్పటికే నివేదికలు తెప్పించుకున్నారు. ఆయన ప్రత్యక్షంగా వాటిని పరిశీలించనున్నట్లు సమాచారం. ఈలోపు యాడా, సాంకేతిక కమిటీలే కాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ముఖ్యమంత్రి కీలక సమావేశం నిర్వహించొచ్చు.

కుట్టి.. కుట్టి.. కోట్లు కొల్లగొట్టి



దోమల మందు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

(మొదటి పేజీ తరువాయి) వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిస్థితి అధ్వానంగా మారింది. మరికొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్, నార్కట్‌పల్లి, నకిరేకల్ తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడి ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పట్టణాలు వేగంగా పెరుగుతున్నాయి. ఇందుకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెరగడం లేదు. దీంతో సకాలంలో తగిన చర్యలు తీసుకోలేకపోతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. స్థానిక సంస్థలు దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకుంటున్న చర్యలతో రూ.కోట్ల నిధులు ఖర్చవుతూనే ఉన్నాయి. అయినా దోమల వ్యాప్తికి కళ్లెం వేయలేకపోతున్నారు. దోమకాటుతో ప్రజలు అనారోగ్యంపాలై ఆసుపత్రుల బాట పడుతున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏటా రూ.12.6 కోట్లు ఖర్చు

దోమల నివారణకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు వ్యక్తిగతంగా ఏటా రూ.10 కోట్లకుపైగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నిరుపేదలు సైతం ప్రతిరోజూ రూ.3 వెచ్చించి మస్కిటో మ్యాట్ కొనుగోలు చేసుకోవాల్సిందే. ఇలా నెలకు రూ.90 ఖర్చు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలకు ఈ ఖర్చు రూ.150 వరకు అవుతోంది. సంపన్నులు రూ.300 వరకు ఖర్చు చేస్తున్నారు. అంటే సరాసరి రూ.180 ఖర్చు చేస్తున్నారన్నమాట.. ఇలా జిల్లావ్యాప్తంగా సుమారు 7 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం రూ.12.6 కోట్లు ఖర్చవుతోంది. దోమ కాటుకు గురై మలేరియా లేదా టైఫాయిడ్, డెంగీ లాంటి విష జ్వరాలు వచ్చాయంటే కనిష్ఠంగా రూ.25 వేలు, గరిష్ఠంగా రూ.50 వేలు ఆసుపత్రికి సమర్పించాల్సిందే.

ఒక్కో పురపాలికకు ఏటా రూ.3 లక్షలు ఖర్చు

దోమల నివారణ కోసం ఏటా ఒక్కో పురపాలిక సంఘం కనిష్ఠంగా రూ.3 లక్షలు వెచ్చిస్తోంది. ఈ నిధులతో మలాథిన్, మస్కిటో లిక్విడ్ (ఎంఆల్) ఆయిల్, ఆయిల్ బాల్స్, ఫాగింగ్ చేసేందుకు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేస్తున్నారు. సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడ పురపాలికలతోపాటు హుజూర్‌నగర్, దేవరకొండ నగర పంచాయతీల్లో మొత్తం ఇలా ఏటా రూ.సుమారు 20 లక్షలు ఖర్చు చేస్తున్నారు.

24 గంటలూ వాడాల్సిందే

మొరిశెట్టి శేఖర్, వీటీరోడ్డు, సూర్యాపేట



మా ప్రాంతంలో దోమల సమస్య తీవ్రంగా ఉంది. వీధి కాల్వలు తీయడం లేదు. ఇంట్లో దోమల నివారణ లిక్విడ్‌ను 24 గంటలూ వాడుతున్నాం. దీంతో నెలకు రెండు బాటిళ్లు వినియోగించాల్సి వస్తోంది. దోమల నివారణకు రూ.160 ఖర్చు చేస్తున్నా.

రోజుకు రూ.4 ఖర్చు చేస్తున్నా

ఎ.ఉపేందర్‌నాయుడు, 60 ఫీట్ల రోడ్డు



దోమల నివారణకు ప్రతి రోజూ రూ.4 ఖర్చు చేస్తున్నా. మా ప్రాంతంలో పదేళ్లుగా నాలా సమస్య ఉంది. దోమలు తీవ్రంగా ఉన్నాయి. వీటి ప్రభావంతో విష జ్వరాలు వస్తాయని భయపడుతున్నాం. వీటి నివారణకు ప్రతి నెలా రూ.120 ఖర్చు అవుతున్నాయి.

ఎంజీయూ అధ్యాపకుడికి మదర్ థెరిసా అవార్డు ప్రదానం

ఎంజీయూ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేష్ మదర్ థెరిసా మెమోరియల్ అవార్డు అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్ థెరిసా జయంతి వేడుకల కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రవాణాశాఖ మంత్రి



మాజీ మంత్రి చంద్రశేఖర్, ప్రొ.అక్బర్ అలీఖాన్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న దోమల రమేష్

చంద్రశేఖర్, తెలంగాణ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ.అక్బర్ అలీఖాన్ నుంచి ఈ అవార్డును స్వీకరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎన్ఎస్ఎస్ విభాగాల ద్వారా సేవా కార్యక్రమాలను ఉత్తమంగా అమలుపరుస్తున్నందుకు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను బాగా నిర్వహిస్తున్నందుగాను ఆయన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు.

బస్సు డిపోను ఏర్పాటు చేయాలి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఆర్టీసీ డిపోతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సు స్టేషన్ నిర్మించాలని తెదేపా పట్టణ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నూతన జిల్లా పరిధిలో ఒకటే బస్సు డిపో ఉండటంతో అది ప్రయాణికుల డిమాండ్ తీర్చలేకపోతోందని చెప్పారు. మూడు జిల్లాలకు ముఖ్య కూడలి ప్రాంతమైన భువనగిరిలో డిపో ఏర్పాటు చేసిన పక్షంలో ప్రజలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందన్నారు. రాత్రి వేళల్లో హైదరాబాదు నుంచి వరంగల్ వైపు వెళ్లే అన్ని బస్సులు తప్పనిసరిగా భువనగిరి బస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి 8 గంటలు దాటాక అన్ని బస్సులు బైపాస్ మీదుగా వెళ్తున్నాయని, కండక్టర్లు, డ్రైవర్లు భువనగిరి ప్రయాణికులను అనుమతించడం లేదని తెలిపారు. దీంతో రాత్రి వేళల్లో హైదరాబాదు నుంచి భువనగిరికి వచ్చే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

రిజర్వేషన్ల సాధనలో మండల్ కీలకపాత్ర

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: బీసీల రిజర్వేషన్ల సాధనలో దివంగత బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ కీలకపాత్ర పోషించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహాచారి అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని మండల్ చిత్రపటానికి నివాళి అర్పించి మాట్లాడారు. నాడు బీసీల హక్కుల సాధనకు పోరాటం సాగించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీల వర్గీకరణకు 12 నెలల గడువును పెంచాలని డిమాండ్ చేశారు. అచ్చయ్య, నారాయణ, మోహన్, లక్ష్మినారాయణ, వెంకటేష్, శివకుమార్ పాల్గొన్నారు.

విదేశీ కొంగల వేటగాళ్ల పట్టివేత

ధర్మారం(అడ్డగూడూరు), న్యూస్‌టుడే: కొంగల వేటగాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన మండలంలోని ధర్మారంలో చోటుచేసుకుంది. ధర్మారానికి చెందిన జీవవైవిద్య కమిటీ సభ్యుడు మందుల కృష్ణ రోడ్డుపై అటుగా వెళ్తుండగా చెరువు సమీపంలో ఆటో కన్పించిందని తెలిపారు. తిరిగి సుమారు గంట తర్వాత వెళ్లి చూడగా ఆటో అక్కడే ఉండడంతో అనుమానం వచ్చిన కృష్ణ చెరువుకట్ట ఎక్కి చూడగా చెరువులోని తుమ్మచెట్లపైకి ఆరుగురు వ్యక్తులు ఎక్కి చెట్లపై ఉన్న విదేశీ కొంగల (సుమారు పదిహేను నుంచి ఇరవై)ను పట్టినట్లు చెప్పారు. పట్టిన కొంగల్లో నాలుగు చనిపోగా మిగిలిన కొంగలను అక్కడేనీటిలో వదిలినట్లు చెప్పారు. ఇటీవల వర్షాలకు ధర్మారం చెరువు నిండి అలుగుపోసింది. దీంతో చెరువులో నీరు సంవృద్ధిగా ఉండడంతో విదేశీ కొంగలు చెరువులో ఉన్న తుమ్మచెట్లపై స్థావరం ఏర్పాటు చేసుకున్నాయని పేర్కొన్నారు. గత మూడ్రోజులుగా వీరు ఆటోలో వచ్చి కొంగలను పట్టి తీసుకెళ్తున్నట్లు కృష్ణ తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని వేటగాళ్లను ప్రశ్నించారు. తాము కేతేపల్లి నుంచి ఆటోలో షికారు చేసుకుంటూ ఇక్కడకు వచ్చామని తెలుపడంతో పోలీసులను వారి ఆటోలో స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించి ఇలాంటి పనులు చేయడం నేరమని వారిని మందలించి పూచీకత్తుపై వదిలేసినట్లు ఏఎస్ఐ ఎం.బాసు తెలిపారు.



ధర్మారం చెరువు వద్ద పట్టిన కొంగలతో వేటగాళ్లు

బొల్లేపల్లి కాల్వ పనులను సత్వరమే పూర్తి చేస్తాం

బొల్లేపల్లి(భువనగిరి గ్రామీణం), న్యూస్‌టుడే: బొల్లేపల్లి కాల్వ పనుల్ని సత్వరమే పూర్తి చేయించి చెరువును నింపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని బొల్లేపల్లి చెరువును, మీటి తండా వద్ద కల్వర్టుతో పాటు పలు తండాలను సందర్శించి కాల్వ పనుల్లో జరుగుతున్న జాప్యంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు కాల్వ నిర్మాణంలో తమ స్థలాలనిచ్చి అధికారులకు సహకరించాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి రైతులకు నీరందించాలని నీటి పారుదల శాఖాధికారులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోద శ్రీనివాస్‌గౌడ్, ముక్కిడి బాలయ్య, గోద మల్లేశం,రఘు, ఫకీర్, శంకరయ్య, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిర్మాణాలకు నిధులు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: భువనగిరి పట్టణంలో అభివృద్ధి నిర్మాణాలకు ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసింది. ప్రత్యేక నిధుల కింద రూ.4.75 కోట్లను విడుదల చేసింది. పట్టణంలోని 30 వార్డుల పరిధిలో ఈ నిధులతో పలు నిర్మాణాలను చేపట్టనున్నారు. మంజూరైన నిధులతో అధికారులు సీసీ రోడ్లను, పార్కుల్లో నిర్మాణాలు, మురుగు కాలువలు, నూతన కార్యాలయ భవనంలో అసంపూర్తి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదించారు. నిర్మాణ పనుల ప్రతిపాదనలు, పాలనాపరమైన అనుమతులను పురపాలకవర్గానికి సంబంధంలేకుండా ప్రత్యేక కమిటీ ఇవ్వనుంది. ఎమ్పీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్, కమిషనర్, డీఈతో కమిటీని ఏర్పాటు చేశారు. మంజూరైన నిధుల నుంచి రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, రూ.50లక్షలతో మురుగు కాలువలు, రూ.50 లక్షలతో పార్కులలో పనులు, రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయంలోని అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టనున్నారు. ఆయా నిర్మాణాతో కొంత మేరకైన ప్రజలు సదుపాయం కలిగే అవకాశం ఉంది.

విఘ్నము సేయకు నాయక

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా అందంగా అలంకరించిన మండపాల్లో గణనాథుడు కొలువుదీరారు. వర్షాన్ని లెక్కచేయకుండా ఆనందోత్సవాల నడుమ స్వామివారిని తీసుకొచ్చిన భక్తులు, ఉత్సవాల నిర్వాహకులు విఘ్నేశ్వరుడి సేవలో నిమగ్నమయ్యారు. వివిధ రూపాల్లో కొలువైన ఏకదంతుడు భక్తుల సేవల్లో తరిస్తున్నారు.

– న్యూస్‌టుడే బృందం



సూర్యాపేట పురపాలికలో హారతి ఇస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



నల్గొండ: వీటీ కాలనీలో పూజల్లో పాల్గొన్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు



సూర్యాపేటలో...

సూర్యాపేటలో.. సూర్యాపేట జిల్లాలో 375 విగ్రహాలు ఏర్పాటు చేశారు. దీనికి గాను జిల్లాలో ఉన్న 1,100 మంది సిబ్బందితో పాటు 289 మంది శిక్షణ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. సూర్యాపేటలోని చౌదరి చెరువు, పాలేరు చెరువు, మూసీ ప్రాంతాల్లో నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయి.



కేరింత : సూర్యాపేటలో గణనాథుడిని ప్రతిష్ఠించేందుకు తీసుకెళ్తూ నృత్యం చేస్తున్న యువకులు



గురుభ్యోనమః : నకిరేకల్ వెంకటేశ్వరాలయంలో పిల్లలకు పాఠాలు చెప్పేఉపాధ్యాయుడి రూపంలో కొలువైన గణనాథుడు



భూదాన్‌పోచంపల్లి : టైఅండ్‌డై ఆధ్వర్యంలో ఇక్కత్ వస్త్రాలతో ప్రతిష్ఠించిన వినాయకుడు



సూర్యాపేట 17వ వార్డు రాజీవ్ చౌక్‌లో డాక్టర్ వినాయకుడు



కాగితపు గుజ్జు గణనాథుడు : చౌటుప్పల్‌లో..



భువనగిరి: సింహ వాహనంపై..



ఆర్బీనగర్‌లో తంగళ్లపల్లి గృహంలో బాలలు ఏర్పాటు చేసుకున్న గణనాథుడు



చింతపల్లిలో...



సూర్యాపేట: తలపై ఏడుకొండల వెంకన్నతో రథంపై గణనాథుడు



భువనగిరి : ఆర్బీనగర్ గుట్ట కింద రాధా కృష్ణులతో కొలువు దీరిన తథాగదుడు



భువనగిరి : హన్మాన్ యూత్ ఏర్పాటు చేసిన భారీ విగ్రహం..



భువనగిరిలో...



నల్గొండ: పద్మావతి కాలనీలో పూజలందుకుంటున్న మట్టి విగ్రహం



నకిరేకల్‌లో మండపానికి వినాయకుడిని తీసుకెళుతున్న మహిళలు



ఖైరతాబాద్ వినాయకుడికి కండువాను అందజేస్తున్న భూదాన్‌పోచంపల్లి చేనేత నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న విద్యార్థులు



పర్యావరణ హితంగా కిసాన్‌నగర్ యూత్ ఏర్పాటు చేసిన మట్టి ప్రతిమలు



మిర్యాలగూడలో...



కొత్తవంతెన వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్

అప్రమత్తం

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగ సందర్భంగా సాగర్ కొత్త వంతెన వద్ద ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. నిమజ్జనం కోసం సాగర్‌కు వచ్చే విగ్రహాల నమోదు, హైదరాబాద్‌కు పశువులు తరలించకుండా చెక్‌పోస్టు వద్ద నిఘా వేస్తున్నట్లు ఎస్సై గౌరునాయుడు తెలిపారు.



హుజూర్‌నగర్‌లో నృత్యం చేస్తూ వినాయకుడి విగ్రహాన్ని తీసుకెళుతున్న భక్తులు



భువనగిరిలో...



సూర్యాపేటలో...



వరుసగా మండపాలకు తరలుతున్న విగ్రహాలు



దేవరకొండలో కవాతు చేస్తున్న పోలీసులు

నిఘా నీడన గణపతి

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో గణనాథులు శుక్రవారం కొలువు దీరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరాలతో పాటు ఉమ్మడి జిల్లాలో ఉన్న మూడు వేల మందికి పైగా పోలీస్, హోంగార్డులను మోహరించారు. వీరితో పాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని డీటీసీలో శిక్షణ పొందుతున్న 240 మంది సిబ్బంది, 12వ పటాలంలో వివిధ విభాగాల్లో శిక్షణ పొందుతున్న 289 మంది శిక్షణ కానిస్టేబుల్ అభ్యర్థులను గణేశ్ మంటపాల వద్ద, శోభాయాత్రల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నారు.



భూదాన్‌పోచంపల్లిలో విదేశీయుల సందడి

పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల హైకోర్టు సూచనల మేరకు క్లబ్ నియమ నిబంధనలకు అనుగుణంగా తాత్కాలికంగా ఏర్పడిన క్లబ్ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొప్పుల వేణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నిక అధికారులుగా క్లబ్ సీనియర్ సభ్యులు వెంపటి యాదేశ్వరరావు, అంగిరేకుల నాగార్జున, శ్రీరంగం గణేశ్ వ్యవహరించగా నూతన కార్యవర్గన్ని శుక్రవారం స్థానిక సాయి బాలజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నామని వివరించారు. 325 మంది సభ్యులు పాల్గొని ఏకగ్రీవ ఎన్నికకు సహకరించారని తెలిపారు. క్లబ్‌లో జరిగిన ప్రతి పనికి పైసాతో సహ లెక్కలు ఉన్నాయని, క్లబ్ గౌరవ సభ్యులు ఏ సమయంలోనైనా నిరభ్యంతరంగా చూసుకోవచ్చని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం:

పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడిగా సయ్యద్ సలీం, ఉపాధ్యక్షుడిగా గోపగాని వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల వేణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కట్టా రవి, కార్యవర్గ సభ్యులుగా గవ్వా కేశవరెడ్డి, టేకులపల్లి శ్రీనివాస రావు, చెవిటి వెంకన్న, తోట శ్యామ్‌ప్రసాద్, బత్తిని వెంకటేశ్వర్లు, బైరు వెంకన్న గౌడ్, అబ్దుల్ రహీమ్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వేణారెడ్డి పేర్కొన్నారు.

'పబ్లిక్ క్లబ్ గౌరవాన్ని దిగజారుస్తున్నారు'

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: కొంతమంది స్వార్థపరులు స్వలాభం కోసం పబ్లిక్ క్లబ్ గౌరవాన్ని దిగజారుస్తున్నారని క్లబ్ అపెక్స్ కమిటీ సభ్యులు ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. క్లబ్ చరిత్రలోనే ఏనాడు సర్వసభ్య సమావేశాలను బయట నిర్వహించలేదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బయట సమావేశాలు నిర్వహించుకొని క్లబ్ సర్వసభ్య సమావేశం జరిపామని పేర్కొనడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో జరిగిన అవతవకలు బయట పడుతాయని, వచ్చే నెల 3న జరగాల్సిన ఎన్నికలను అడ్డుకోవడానికి అడ్డగోలు ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలతో బూటకపు కమిటీలు వేసుకుంటూ సభ్యులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వచ్చే నెల 3న ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల అధికారి సూర్యాపేట తహసీల్దారు సమక్షంలో ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. కొత్తగా చేరిన సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అపెక్స్ కమిటీ సభ్యులు కట్కూరి గన్నారెడ్డి, బొల్లెద్దు దశరథ, పెద్దిరెడ్డి గణేష్, శనగాని రాంబాబు గౌడ్, సబ్బా నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు వట్టే జానయ్య యాదవ్, గుడిపుడి వెంకటేశ్వర్లు, పుట్ట కిశోర్, పాటి నాగిరెడ్డి, మొరిశెట్టి శ్రీనివాస్, నర్సయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

29న అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేటలో క్రీడాపోటీలు జరుగనున్నట్లు యువజన సర్వీసులు, క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు 14 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల వయస్సు లోపు గల బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు, 17 నుంచి 19 సంవత్సరాల లోపు గల బాలబాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలిచిన వారు 29న ఉదయం 9 గంటలకు హాజరై పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆర్డీవోతో అమర్యాదగా ప్రవర్తించిన యువకుడు

పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయానికి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన యువకుడు అమర్యాదగా ప్రవర్తించడంతో అతన్ని పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకట్ రెడ్డి అనే యువకుడు తమకు 46 సర్వే నెంబరులో భూమి ఉందని, అది యాదాద్రి ప్రాజెక్టు పరిధిలోకి వెళ్తుందని పరిహారం అందించాలని దరఖాస్తుతో వచ్చాడు. ఈ దరఖాస్తుపై మంత్రి హరీష్‌రావు సిఫార్సు చేసినట్లుగా ఉంది. ఇదే విషయమై సదరు యువకుడి తండ్రి గతవారం దామరచర్ల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఈ 46 సర్వే నెంబరు ప్రాజెక్టు పరిధిలోకి రావడంలేదని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. అయినప్పటికీ ఒప్పుకోకుండా కొత్తపల్లి వెంకట్‌రెడ్డి మిర్యాలగూడ ఆర్డీవోను కలిసేందుకు శనివారం ఉదయం 11 గంటలకు కార్యాలయానికి వచ్చాడు. ఆర్డీవో సిబ్బందితో సమీక్ష సమావేశంలో ఉండటంతో అటెండరు లోనికి అనుమతించలేదు. దీంతో అటెండరును నానాదుర్భాషలాడాడు. అటెండరు ఆర్డీవో గదిలోకి యువకుడిని పంపాడు. ఆర్డీవో కిషన్‌రావు వద్దకు వెళ్లిన యువకుడు అమర్యాదగా మాట్లాడటంతో పాటు తాను మంత్రి హరీష్‌రావు సంతకం ఫోర్జరీ చేసినట్లుగా కేసు పెట్టుకొమ్మంటూ వాగ్వాదానికి దిగాడు. దీంతో ఆర్డీవో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి వచ్చి యువకుడిని అదుపులోకి తీసుకున్నాడు. ఆర్డీవో స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.



ఆర్డీవోతో అమర్యాదగా ప్రవర్తించిన యువకుడు కొత్తపల్లి వెంకట్‌రెడ్డి

గుట్టలో మరో డిపో

సేవల విస్తరణకు ఆర్టీసీ యోచన



యాదగిరిగుట్ట డిపో వద్ద బస్సులు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే:

నలుదిక్కులా నారసింహ క్షేత్ర ఖ్యాతిని విస్తరించేలా అభివృద్ధి పరిచేందుకు శ్రమిస్తున్న యాదాద్రి ఆలయాభివృద్ధి ప్రాధికార సంస్థ (యాడా) రవాణా సేవలపై దృష్టి సారించింది. ఇందులో ఆర్టీసీ కూడా భాగస్వామమై భక్తులకు మెరుగైన సేవలు అందించే యోచనలో ఉంది. అందులో భాగంగా యాదగిరిగుట్టలో మరో డిపో ఏర్పాటు చేసి రవాణా సదుపాయాలను విస్తృతపరచాలని భావిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో ప్రభుత్వ శాఖలు యాదాద్రి క్షేత్రాభివృద్ధిలో భాగస్వాములవుతున్నాయి. అటవీశాఖ ద్వారా ఉద్యానాలు, ఆర్అండ్‌బీ ద్వారా రహదారుల నిర్మాణంలో ఉన్నాయి. సప్త గోపురాలతో ఆలయ విస్తరణ.. 850 ఎకరాల్లో ఆలయ నగరి ఆవిష్కృతం కానున్నాయి.

క్షేత్రాభివృద్ధి పూర్తయ్యాక వచ్చే యాత్రికుల రాకపోకలకు తగు రవాణా ఏర్పాట్లు ఉండాలన్నదే 'యాడా' ప్రణాళిక. భక్తులకు అనుగుణంగా బస్సులు నడిపేందుకు ఆర్టీసీతో 'యాడా' చర్చిస్తోంది. సీఎం ఆశయానికి తగ్గట్లు తమ సంస్థ వ్యవహరిస్తుందని ఆర్టీసీ ఛైర్మన్ సత్యనారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే.

మరో డిపో ఏర్పాటుకు రాయగిరి, భువనగిరి మధ్య స్థలాన్ని కేటాయిస్తే భవిష్యత్‌లో రవాణా వసతులు మెరుగుపడే అవకాశాలు ఉంటాయని సంస్థ భావిస్తున్నట్లు ఆర్టీసీ నల్గొండ రీజినల్ మేనేజర్ విజయ్ కుమార్ చెప్పారు. రెండు డిపోల ద్వారా యాదాద్రికి రాకపోకల సౌకర్యాన్ని మెరుగు పర్చాలని యోచిస్తున్నామన్నారు. అందుకే 30 ఎకరాల స్థలాన్ని కోరుతున్నామని చెప్పారు. కొండపైనే కాకుండా ఆలయ నగరిలో అధునాతన రీతిలో బస్‌స్టేషన్లను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. అయితే మాస్టర్ ప్లాన్ పూర్తయ్యాకే స్థల కేటాయింపులు జరగొచ్చు.

యాదగిరిగుట్ట నుంచి ఇతర పుణ్య క్షేత్రాలతోపాటు జిల్లా కేంద్రాలకు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. తిరుపతి, కాణిపాకం, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, విజయవాడ, మహారాష్ట్రలోని షిరిడీ ప్రాంతాలకు బస్సుల సదుపాయం కల్పించే ప్రతిపాదనలతో రెండో డిపో ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. తెలంగాణలో గల ఆలయాలు, పర్యటక ప్రాంతాలే కాకుండా అన్ని జిల్లాలకు రవాణా వసతులు కలగనున్నాయి. జంటనగరాల్లోని కాలనీలకు నేరుగా బస్సులు నడపాలన్న ఆలోచన రూపుదాల్చనుంది.

అనుకున్న ప్రకారం రెండు డిపోలు ఏర్పాటైతే ఒకటేమో ఎక్స్‌ప్రెస్, లగ్జరీ సర్వీసులతో దూరప్రాంతాలకు, రెండో డిపో ద్వారా సమీప జిల్లాకేంద్రాలు, పల్లె ప్రాంతాలకు రవాణా వసతులు కల్పించవచ్చు. మరో నాలుగు నెలల్లో స్థల కేటాయింపులు జరగొచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఇప్పుడున్న డిపోతోపాటు అదనంగా మరోటి ఏర్పరిచి వివిధ దూరప్రాంతాలకు బస్సుల వసతి కల్పించాలన్న ప్రతిపాదనలున్నాయి. సంస్థ పరంగా మరో డిపో నిర్మాణానికి ఉన్నతాధికారులు అంగీకరించినట్లు తెలుస్తోంది. యాదాద్రి పరిధిలో తమకు 30 ఎకరాల స్థలం అప్పగించాలని ఆర్టీసీ అధికారులు 'యాడా'ను కోరుతున్నారు. మాస్టర్ ప్లాన్ ద్వారా ఆలయ నగరి నిర్మాణానికి సిద్ధమైన ప్రాధికార సంస్థ డిపోల ఏర్పాట్లను సైతం మాస్టర్ ప్లాన్‌లో పొందుపరచాలనుకుంటోంది.

ప్రస్తుతం కొనసాగుతున్న డిపోను మరోచోటికి తరలించాలని 'యాడా' నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ యోచనతో ఆర్టీసీకి మల్లాపురంలో కేటాయించనున్న స్థలంతోపాటు ఆలయ గోశాల ప్రాంగణాన్ని ఆ సంస్థ అధికారులు గత ఏడాది అక్టోబర్‌లో సందర్శించారు. తొలి దఫాలో 14 ఎకరాల స్థలం అప్పగించాలని ప్రాధికార సంస్థ నిర్ణయించుకుంది. డిపో స్థలాన్ని స్వాధీనం చేసుకుని అభివృద్ధి పర్చాలని యోచిస్తోంది.



కేటాయింపునకు ప్రతిపాదించిన ఆలయ గోశాల ప్రాంగణం

ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలి

రేపు నాగార్జున సాగర్‌లో సీపీఎం ఆందోళన

రెడ్డికాలనీ(మిర్యాలగూడ), న్యూస్‌టుడే: కృష్ణానది ఎగువనున్న ఆల్మట్టి జలాశయం నుంచి శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కృష్ణానది ఎగువనున్న కర్నాటక, మహారాష్ట్రల్లో అక్రమ ప్రాజెక్టులు నిర్మించి అడ్డగోలుగా నీటిని మళ్లిస్తున్నారన్నారు. దీంతో దిగువనున్న తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడికి గురికావల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దిగువ రాష్ట్రాల నీటి అవసరాలను కృష్ణాబోర్డుకు తెలిపి, దామాషా పద్ధతిలో నీటి వాటా సాధించడంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. అక్రమంగా ప్రాజెక్టుల ఎత్తుపెంచి నీటిమళ్లింపు వల్ల రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతోపాటు జంటనగరాలకు తాగునీరు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. మూడేళ్లుగా ఏర్పడిన నీటి ఎద్దడే ఇందుకు నిదర్శనమన్నారు. ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నాగార్జున సాగర్‌లో ఆయకట్టు రైతాంగం, ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, చంద్రశేఖర్, గౌతంరెడ్డి, మహ్మద్‌బిన్‌సయీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

అర్హులకు ధ్రువ పత్రాలు: డీఆర్డీవో

చివ్వెంల, న్యూస్‌టుడే: వైద్యులు సదరమ్ శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని డీఆర్డీవో ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదరమ్ శిబిరంలో వైద్యులు దివ్యాంగులకు పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం డీఆర్డీవో మాట్లాడుతూ ప్రతి నెల జిల్లా స్థాయిలో నిర్వహించే సదరమ్ శిబిరాన్ని అవసరమున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందాలని తెలిపారు. సుమారు 400 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎముకల వైద్యులు చంద్రశేఖర్, రమేష్‌నాయక్, కంటి పరీక్షల నిపుణులు రమేష్‌కుమార్, చెవి, ముక్కు, గొంతు వైద్యుడు ఆనంద్, ఫిజియోథెరపీ కృష్ణయువత, ఎం.శిరీష శిబిరం నిర్వాహకులు డీఆర్డీఏ కార్యాలయ ఏపీఎం వెంకట్‌రెడ్డి, మల్లేష్, సైదయ్య, వెంకన్న, శోభ తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో సదరమ్ శిబిరంలో అర్జీలను పరిశీలిస్తున్న డీఆర్డీవో కిరణ్‌కుమార్

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవం(సెప్టెంబర్ 5)ను పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు అన్ని స్థాయిల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకటనర్సమ్మ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసే ఉపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలని, ఈ నెల 28న సాయంత్రం ఐదు గంటలలోపు సంబంధిత మండల విద్యాధికారులకు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.



నార్కట్‌పల్లి పెద్ద చెర్వులో ట్రాక్టర్లలోకి మట్టిని ఎత్తుతున్న పొక్లెయిన్



మట్టి తవ్వకాలతో ఏర్పడిన ప్రమాదకరమైన గుంతలో నిలిచిన నీళ్లు

నిబంధనలు మన్నులో.. ఆదాయం అక్రమార్కుల జేబులో..

చెరువుల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు

రూ.లక్షల్లో ప్రజాధనం దోపిడీ

మృత్యుకుహరాలుగా గుంతలు

కేతేపల్లి మండలంలోని నిమ్మలమ్మ చెరువులో ఈతకు వెళ్లిన ఐదుగురు చిన్నారులు గత మార్చిలో మృత్యువాత పడ్డారు. దీనికి ప్రధాన కారణం ఈత రాకపోవడంతో పాటు చెరువులో మట్టి తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలని స్థానికులు చెబుతున్నారు.

చిట్యాల మండలం ఎలికట్టెలో రెండు నెలలక్రితం చెరువులో ఈతకు వెళ్లిని చిన్నారి ఒకరు మృతి చెందారు.

నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లం ఉదయ సముద్రం కట్ట పనుల నిమిత్తం పక్కన మట్టి తవ్వకాలు జరపగా గుంతలు ఏర్పడ్డాయి. మూడు నెలల క్రితం అక్కడికి ఈతకు వెళ్లిన చిన్నారుల్లో ఒకరు మృతి చెందారు.

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే:

నిబంధనలకు విరుద్ధంగా జరిపే మట్టి తవ్వకాలు వ్యాపారుల జేబులు నింపుతుండగా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. మట్టి గుంతల్లోకి ఈతకు వెళ్లిన చిన్నారులు లోతు తెలియక అందులో చిక్కుకొని మృతువాత పడుతున్నారు. చేపల వేటకు, బహిర్భూమికి వెళ్లిన ఎందరో అమాయకులు ప్రమాదంలో చిక్కుకుంటున్నారు. ఇలా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్న అధికారులు మాత్రం అక్రమ తవ్వకాల వైపు కన్నెత్తిచూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదీ పరిస్థితి....

నార్కట్‌పల్లి మండలంలోని పెద్ద చెర్వు, యల్లారెడ్డిగూడెం సోమసముద్రం, చెర్వుగట్టు నల్లకుంటల్లో అక్రమార్కులు ఇష్టారీతిన తవ్వకాలు చేపట్టారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో గుంతల్లో నీరు చేరి అవి ప్రమాదకరంగా ఉన్నాయి.

నార్కట్‌పల్లిలోని పెద్ద చెర్వులో ఎటువంటి అనుమతులు లేకుండా రోజూ వందలాది ట్రాక్టర్లలో మట్టిని తవ్వుతున్నారు. ఏర్పడిన గుంతలు వ్యవసాయ బావులను తలపిస్తున్నాయి. ఇదంతా నిత్యం తహసీల్దారు, పోలీస్ కార్యాలయాల పరిసరాల్లో జరుగుతున్నా కనీసం పట్టించుకోవడం లేదు. మూడునెలలుగా సుమారుగా 30వేల ట్రిప్పుల మట్టిని తరలించినట్లు తెలుస్తోంది. కానీ, ఒక్క ట్రిప్పునకూ అనుమతి తీసుకున్న దాఖలాలు లేవు. స్థిరాస్థి వ్యాపారులు, ఇళ్ల నిర్మాణం, ఫంక్షన్‌హాల్‌ల నిర్మాణాలకు, ఇట్టుక బట్టీల వ్యాపారులు అక్రమంగా తవ్వకాలు జరిపి మట్టిని తీసుకెళుతున్నారు.

యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు గ్రామాల్లో స్థిరాస్థి వ్యాపారం జోరుగా సాగుతున్నందున వ్యాపారులు మట్టిని తీసుకెళుతున్నారు. ఇదంతా రాజకీయ నాయకుల కనుసన్నల్లో జరగడంతో కనీసం అడ్డు చెప్పేవారు లేకుండా పోయారు. ఎవరైనా అడిగితే ప్రత్యక్ష దాడులకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

అనుమతులు తీసుకోవాల్సిందిలా...

ప్రభుత్వ, ప్రైవేటు ఏ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టినా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. తవ్వకాలు చేపట్టేందుకు ముందుగా గనులు, భూగర్భ శాఖ జిల్లా కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇవి రెండు రకాలుంటాయి.

స్థానికంగా ఇళ్ల నిర్మాణాలకు, తక్కువ మొత్తంలో అవసరమున్న తవ్వకాలకు తహసీల్దారు నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) తీసుకోవాలి. అనంతరం మీ సేవ కేంద్రాల ద్వారా గనుల, భూగర్భశాఖలకు దరఖాస్తు చేసుకోవాలి.

ఎక్కువ మొత్తంలో లేదా నెలరోజుల కంటే ఎక్కువగా మట్టి తవ్వకాలు జరపాలంటే జిల్లా పాలనాధికారి నుంచి అనుమతి పొందాలి. అంతకు ముందు భూగర్భశాఖ, కాలుష్య నియంత్రణ, డీఎఫ్‌వో, సంబంధిత ఆర్డీవో, తహసీల్దారుకు అనుమతులు కోరితే వారు స్థలానికి వెళ్లి పరిశీలించిన అనంతరం వారి ఆమోదంతోనే పాలనాధికారికి నివేదిక అందజేస్తారు.

ప్రైవేటు భూముల్లో అయితే సంబంధిత పట్టాదారు ఆమోదం తెలపాలి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఎక్కడ తవ్వకాలు జరిపినా హెక్టారుకు (2.20 ఎకరాలు) రూ.50 వేలు గనులశాఖకు, మరో రూ.50 వేలు తపాలాశాఖలో రిజిస్ట్రేషన్ కోసం చెల్లించాలి. విక్రయాలపై అదనంగా 2.25 శాతం పన్ను చెల్లించాలి. ఇలా చెల్లించకపోవడంతో నార్కట్‌పల్లి మండలంలోని పెద్దచెర్వులో చేపడుతున్న మట్టితవ్వకాలతో రూ.లక్షల్లో ప్రజాధనం అక్రమార్కుల పరమవుతోంది. బహిరంగ మార్కెట్‌లో టిప్పర్‌కు రూ.1200 నుంచి రూ.1400 వరకు, ట్రాక్టర్‌కు రూ. 1000 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి పైసా చెల్లించకుండా ఆదాయానికి గండి కొడుతున్నారు.

ఇలా చర్యలు తీసుకోవచ్చు...

గనులు, భూగర్భ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు అనుమతులు లేని మట్టితవ్వకాలపై చర్యలు తీసుకునే అధికారం ఉంది. తవ్వకాలు చేస్తున్న వాహనాలను సీజ్ చేయవచ్చు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. ప్రైవేటు, పట్టా భూములేవైనా రద్దు చేయవచ్చు. గతంలో చేసిన తవ్వకాలకూ పన్నులు వసూలు చేసే అధికారం ఉంటుంది. ఇన్ని అధికారులు కేటాయించినా స్థానిక రెవెన్యూ అధికారులు, గనులు, భూగర్భ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

అభివృద్ధి ముసుగులో...

రహదారులు, ఇళ్ల నిర్మాణాలు, చెరువుల కట్టలకు మట్టి పనులు చేపట్టడానికి మొరం అవసరం. దీనిని అడ్డుగా చెప్పుకుంటూ ఇష్టారీతిన తవ్వకాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూముల తోపాటు ప్రైవేటు భూములను తవ్వేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అవి పూర్తిగా నిండి ప్రమాదకరంగా మారాయి.

అనుమతిలేని వారిపై చర్యలు

–విజయలక్ష్మి, తహసీల్దారు, నార్కట్‌పల్లి

అనుమతులు తీసుకోకుండా మట్టి తవ్వకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాలనూ సీజ్ చేస్తాం. ఇప్పటి వరకు మట్టి తవ్వకాలు మా దృష్టికి రాలేదు. వెంటనే పరిశీలిస్తాం. స్థానిక వీఆర్వోలతో సమాచారం తెలుసుకొని మట్టితవ్వకాలు లేకుండా చేస్తాం. ఎవరైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే కేసులు నమోదు చేయిస్తాం.



మట్టపల్లి ఆలయంలో క్షేత్ర పాలకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తోన్న అర్చకులు

క్షేత్ర పాలకుడికి నాగవల్లీ దళార్చన

మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: మట్టపల్లి లక్ష్మీనృసింహుని ఆలయంలో శనివారం క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చన (తమలపాకులతో)నిర్వహించారు. ఉదయం మన్యసూక్త పారాయణం, అష్టోత్తర పూజలు పూర్తయ్యాక పరివార దేవతలకు సుదర్శన, నారసింహ హోమాలు జరిగాయి. ప్రాబోధి నివేదనల అనంతరం నృసింహునికి వైఖానస ఆగమ ప్రకారం పంచామృతాలతో అభిషేకాలు, ఆరె పత్రితో పూజలు చేశారు. ఉపాలయాల్లోని గోదాదేవికి కుంకుమార్చనలు, విఖనసాది ఆళ్వారులకు అర్చనలు జరిపారు. శుక్రవారం రాత్రి ఆలయంలో బస చేసిన భక్తులు ఉదయం కృష్ణానదిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. మధ్యాహ్నం మంత్రపుష్ప నీరాజనాలు, మహర్నివేదనలు జరిగాయి. తదుపరి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని క్షేత్రంలోని శివాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి శుక్రవారం పూజాదికాలు నిర్వహించి ఇష్ట ప్రసాదాలు ఆరగింపు చేశారు. ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈవో పి.యాదగిరి, వీఆర్వో వెంకటరామారావు, ఎస్వీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వారాంతపు ఆదాయం రూ.82 వేలు

లక్ష్మీనృసింహునికి వివిధ వనరుల ద్వారా వారాంతపు ఆదాయం రూ.82 వేలు సమకూరింది. ఈనెల 20 నుంచి 26 వరకు ఆలయంలో భక్తులు నిర్వహించిన అభిషేకాలు, ఆర్జిత సేవలతో పాటు వాహన పూజలు, ప్రసాద విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని శనివారం లెక్కించినట్లు ఛైర్మన్, ఈవో తెలిపారు.

32 పశువైద్య శిబిరాల నిర్వహణ

నడిగూడెం, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకంలో భాగంగా, జిల్లా పశువైద్య శాఖ సహకారంతో సూర్యాపేట జిల్లాలో 27 గ్రామాల్లో 32 పశువైద్య శిబిరాలు నిర్వహించినట్లు పీవీ నర్సింహారావు పశువైద్య కళాశాల ఆచార్యులు డా.రాజన్న తెలిపారు. రామాపురంలో పశువైద్య శిబిరం నిర్వహించడానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. పశువైద్య కళాశాలకు చెందిన 14 మంది పీజీ విద్యార్థులు, 71 మంది వైద్య విద్యార్థులు, 15 మంది వైద్య కళాశాల ఆచార్యులు ఈ శిబిరాల్లో పాల్గొని పశువులకు వైద్య సేవలు, పలు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కువగా గర్భకోశ వ్యాధులున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సమావేశంలో కోదాడ పశువైద్య సహాయ సంచాలకులు అనిల్‌కుమార్, మండల పశువైద్యుడు రవికుమార్ పాల్గొన్నారు.



రామాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డా.రాజన్న

639 అడుగులకు పెరిగిన మూసీ నీటిమట్టం

మూసీ ప్రాజెక్టు(కేతేపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్దజలాశయమైన మూసీ ప్రాజెక్టు నీటిమట్టం 639 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు జలాశయంలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 639 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 400 క్యూసెక్కుల వరదనీరు వస్తోంది. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.9 టీఎంసీల నీరు ఉన్నట్లు మూసీ ప్రాజెక్టు ఇంజినీర్ ఎన్.రమేష్ తెలిపారు. ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది డ్యామ్‌పైనే మకాంవేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వానాకాలం సీజనులోనే మూసీ నిండుతుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



639 అడుగులకు చేరిన మూసీ నీటిమట్టం

భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యం

చెర్వుగట్టు(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోన్న చెర్వుగట్టు క్షేత్రానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించటమే ప్రాధాన్యంగా ముందుకెళ్లనున్నట్లు ఆలయ ఈవో సైకం అంజనారెడ్డి తెలిపారు. నూతనంగా ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ప్రతి గురువారం సిబ్బందితో ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. మొదటగా భక్తులకు అవసరమైనన్ని మరుగుదొడ్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి పౌర్ణమికి దేవాలయంలో నిర్వహించే స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఇకనుంచి కల్యాణ మండపంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులకు మంచినీటి వసతి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. శ్రీశైలం, వేములవాడ క్షేత్రాల్లో పర్యటించి అక్కడ ఉన్నటువంటి ప్రత్యేక పూజావిశేషాలు తెలుసుకొని ఇక్కడా చేపడతామని వివరించారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.

★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Award, Reward మధ్య తేడా..?

K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేకపోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja


Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

– **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

– **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

– **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

– **బి. రాజేశ్వర్,** పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?


జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



– **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

ఎంజీయూ క్రీడల కాలమానిని ఆవిష్కరణ

ఎంజీయూ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం 2017-18 విద్యా సంవత్సరం క్రీడల కాలమానిని శనివారం నల్గొండ పరిధిలోని యూనివర్సిటీలో వీసీ అల్తాఫ్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో చదువుతో పాటు క్రీడలను అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి క్రీడా టోర్నమెంట్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, ఎంజీయూ స్పోర్ట్స్‌బోర్డ్ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, సరిత, కళ్యాణి, అల్వాల్ రవి, శ్యాంసుందర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట కలెక్టర్, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు 2017-18 సంవత్సరానికి గాను ఉపకార వేతనాలు పొందేందుకు అంతర్జాలం ద్వారా ఈపాస్.సీజీజీ.జీవోబీ.ఇన్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కె.దయానందరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధిత కళాశాల ప్రధానాచార్యులు ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, తదుపరి గడువు పెంపు ఉండదని పేర్కొన్నారు. అంతర్జాలలో నమోదు చేసుకున్న దరఖాస్తులను జిల్లా ఎస్సీ అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

సాగుకు యోగ్యమైన భూమిని విక్రయించేందుకు ముందుకు రావాలి

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూమిలేని నిరుపేద ఎస్సీ(షెడ్యూల్డ్ కులా)లకు మూడెకరాల భూమిని పంపిణీ చేసేందుకు ఆసక్తి గల రైతుల నుంచి భూములను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని జేసీ డి.సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు వ్యవసాయానికి యోగ్యమైన భూములను రైతులు విక్రయించేందుకు ముందుకు రావాలని కోరారు. ఆసక్తి గల కర్షకులు తమ భూముల పట్టా పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్ తదితర వివరాలను సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని తెలిపారు. కుడకుడలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో డీడీ దయానందరాణిని సంప్రదించాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: **కాలాంతకులు** (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: **అపురూపచిత్రాలు:** నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) –** ప్రాన్స్ తెంపుర & యెకిసాబ్బ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్ –** వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు –** బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్ –** బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15:** సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) **–** మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న **గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO: ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

STAR MOVIES: ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, మధ్యాహ్నం: 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, సాయంత్రం:04-50 టామ్ యమ్ గూంగ్ 2, రాత్రి:07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB: ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా: ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, మధ్యాహ్నం: 02-31 వివాహ్, సాయంత్రం: 06-04 ధమాల్, రాత్రి: 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.


★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.

★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.

★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు

★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.

★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి

★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది

★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80-100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు

★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

- ★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
- ★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
- ★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమి పై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
- ★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
- ★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
- ★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

ఉచ్చు... బిగుస్తోంది

✧ నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిధుల దుర్వినియోగంపై చర్యలు

✧ గతంలో ఒకరు, తాజాగా మరొకరు సస్పెన్షన్ ✧ మరికొందరిపై వేటు పడే అవకాశం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో గతంలో విద్యార్థుల ఫీజుల దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగులకు రీ అడిటింగ్‌తో ఉచ్చు బిగుస్తోంది. ఈ వ్యవహారంలో గతంలోనే ఓ మహిళ ఉద్యోగి సస్పెండ్ కాగా తాజాగా జరిగిన అడిటింగ్‌లో మరో టైపిస్ట్ ఉద్యోగి సైతం సస్పెండ్ అయ్యారు. రీ అడిటింగ్‌తో కళాశాలలో జరిగిన అవినీతి డొంకను ఉన్నతాధికారులు కదిలిస్తూ... చర్యలు ముమ్మరం చేయడంతో ఈ అవినీతిలో భాగస్వాములైన మరి కొంతమంది ఉద్యోగులపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.



నల్గొండ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల

అప్పట్లో ఏం జరిగిందంటే...

నల్గొండ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 2009 నుంచి 2013 వరకు విద్యార్థుల ఫీజులు భారీగా పక్కదారి పట్టాయి. ఎంత మొత్తం అనేది స్పష్టంగా తెలియకపోయినా రూ.30లక్షలు నుంచి రూ.40 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఆ నాలుగేళ్లలో కళాశాల విద్యార్థుల నుంచి వసూలు చేసిన అడ్మిషన్ ఫీజులను కళాశాల రికార్డుల్లో నమోదు చేయకుండా దొంగ మార్గాల్లో కొందరు ఉద్యోగులు ఆ ఫీజులను తమ సొంత ఖర్చులకు ఉపయోగించుకుని అక్రమాలకు పాల్పడ్డారు. ఈ వ్యవహారం 2016లో బయటపడటంతో ఆర్‌జేడీ ధర్జన్ ఆదేశాల మేరకు అప్పట్లో కళాశాల రసీదు పుస్తకాలను కూడా స్వాధీనం చేసుకుని విచారణ సైతం నిర్వహించారు. ఆ విచారణలో కొంతమేరనే నిధులు దుర్వినియోగం అయ్యాయనే తెలిపారు తప్ప పూర్తిస్థాయిలో అవినీతి ఎంత జరిగిందని తేల్చలేదు. ఇప్పటి వరకు రెండు సార్లు కళాశాలలో ఉన్నతాధికారులు ఆడిటింగ్ నిర్వహించారు. మొదటి అడిటింగ్‌కు ముందే ఒక మహిళ ఉద్యోగి సస్పెండ్ కాగా తాజాగా జరిగిన రెండో ఆడిటింగ్‌లో మరో టైపిస్ట్ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. వీరేకాక ఇక్కడ పనిచేసిన మరికొంత మంది పేర్లు నిధుల దుర్వినియోగం వ్యవహారంలో బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

న్యాక్ బిల్లుల వ్యవహారంలో ప్రిన్సిపల్‌కు మెమో..?

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను 2015లో న్యాక్ బృందం సందర్శించింది. న్యాక్ బృందం వచ్చే సందర్భంలో కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.8 లక్షల వరకు ఖర్చు చేశారు. ఈ ఖర్చు చేసిన నిధుల్లో చాలావరకు నిధులు దుర్వినియోగమయ్యాయని, అందుకుగాను వివరణ ఇవ్వాలని తాజాగా కళాశాల ప్రిన్సిపల్‌కు ఉన్నత విద్యా మండలి కమిషనర్ మెమో జారీ చేసినట్టు సమాచారం.

ఆ ఇద్దరు కీలకం..?

నల్గొండ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో నిధుల దుర్వినియోగం వ్యవహారంలో చిన్నస్థాయి ఉద్యోగులపైనే వేటు పడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో అప్పట్లో ఇక్కడ పనిచేసిన ఇద్దరు వ్యక్తులు కీలకంగా వ్యవహరించారని.. అయినా వారిపై ఇప్పటికీ విచారణ సాగలేదని.. ఎంచక్కా పదోన్నతులతో ఉద్యోగాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఇద్దరిని సక్రమంగా విచారిస్తే మరికొందరి పేర్లు బయటపడటంతో పాటు అన్ని విషయాలు తెలిసే అవకాశముంటుందని చెబుతున్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి..

జిల్లా శంకర్, టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్

నల్గొండ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం. ఈ వ్యవహారంలో అవినీతికి పాల్పడిన ఏ ఉద్యోగిని వదలకుండా విచారణ చేసి, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలి.

లోతైన విచారణ జరగాలి..

గండిచెర్వు వెంకన్నగౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు

ప్రభుత్వ కళాశాల అంటే ఏ పని చేసినా లెక్క ఉంటుంది. అలాంటి కళాశాలలో రూ.లక్షల్లో నిధులు దుర్వినియోగం అవడం దారుణమైన విషయం. ఈ వ్యవహారంలో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించడం ఆలస్యమైంది. లోతైన విచారణ జరిపించి అసలు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. దుర్వినియోగమైన నిధులను తిరిగి తెప్పించాలి.

మూసీ నదికి వరద

రాకపోకలకు అంతరాయం

భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్-న్యూస్‌టుడే: రెండు రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు మూసీనది ప్రవాహ ఉద్ధృతి పెరిగింది. భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో శనివారం మూసీనదిపై ఉన్న వంతెనపై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో బీబీనగర్, భువనగిరి ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

భట్టుగూడెం - పెద్దరావులపల్లి మధ్య..

బీబీనగర్ మండలం భట్టుగూడెం శివారులో మూసీ వంతెనపై నుంచి వర్షనీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో శనివారం మండలంలోని భట్టుగూడెం నుంచి భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దరావులపల్లి మధ్యన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. మధ్యాహ్నం తరువాత రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.


పెద్దరావులపల్లి-భట్టుగూడెం మధ్య వంతెనపై నుంచి ప్రవహిస్తున్న నీరు

గణేశుడిని ఆరాధించడమంటే ప్రకృతిని పూజించడమే: మంత్రి

భానుపురి, న్యూస్‌టుడే: గణేశుడిని ఆరాధించడం అంటే ప్రకృతిని పూజించడమే అని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలిక కార్యాలయంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే కొలిచి భక్తిభావం పెంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అత్యాశతో పర్యావరణానికి ఆటంకాలు కలిగించి కాలుష్యాన్ని పెంచుకొని కొత్త జబ్బులు కొనితెచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడటానికి రూ.వేల కోట్లు ఖర్చుపెట్టి మనకు మనమే నష్టం చేసుకుంటున్నామని తెలిపారు. సూర్యాపేట పట్టణ ప్రజలు చైతన్యంగా ఆలోచించి మట్టి గణపతులను పూజిస్తున్నారని పేర్కొన్నారు. మూడేళ్లుగా పురపాలిక ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్నందుకు పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పురపాలిక అధికారులు, తెరాస నాయకులు, పట్టణవాసులు పాల్గొన్నారు.


మట్టి వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు

జిల్లాలో 3,51,935 మంది లబ్ధిదారులకు పంపిణీ


కలెక్టరేట్‌లో దూరదృశ్య శ్రవణ మాధ్యమ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ కె.సురేంద్రమోహన్, తదితరులు

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: దసరా కానుకగా మహిళలకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేయనుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. శనివారం జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన దూర దృశ్య శ్రవణ మాధ్యమ సమావేశంలో ఆయన కలెక్టర్లకు పలు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.04కోట్ల మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో లబ్ధిదారులకు చీరలు అందివ్వాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండి తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారులు, పురపాలిక కమిషనర్లు గ్రామాలు, వార్డుల వారీగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి పంపాలన్నారు. చీరలను నిల్వ చేసేందుకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో గోదాములను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 31 వరకు గోదాముల ఎంపిక చేసుకోవాలని, సెప్టెంబరు 15 వరకు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 609 రేషన్ దుకాణాలలో 3,51,935 మంది మహిళలను లబ్ధిదారులుగా గుర్తించామని, చీరల నిల్వ చేసేందుకు నాలుగు గోదాములను ఎంపిక చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో పి.యాదిరెడ్డి, డీఎస్వో అనురాధ, డీఆర్డీవో ఎస్.కిరణ్‌కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి రాంపతి, పురపాలిక కమిషనర్ వడ్డె సురేందర్ పాల్గొన్నారు.

పాత పింఛను విధానం అమలు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సెప్టెంబరు 1ని పింఛను విద్రోహ దినంగా పాటించి జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌ల వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు అన్నారు. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పెన్‌పహాడ్‌లో ధర్నా గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీహెచ్.రాములు మాట్లాడుతూ సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్త విధానం అవలంబిస్తున్నందున రాష్ట్రంలోని లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల భద్రత ఆగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు యం.వెంకన్న, బి.రమేష్, ఎస్.వెంకటేశ్వర్లు, మెంచు వెంకన్న, సునీత, వరలక్ష్మి, ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు, తదితరులు